# ఇంటర్నేషనల్ పెంటికోస్టల్ హోలినెస్ చర్చ్

సౌత్ ఇండియా

# సండే స్కూల్ పాఠాలు

(Vol. 2)

Kid's Sunday School Place

## స్వాగతం!

ఈ పుస్తకములోని పాఠాలు 4 నుండి 9 సంవత్సరాల పిల్లల కొరకు ప్రత్యేకముగా రూపొందింపబడినవి. ఈ వయస్సులో ఉన్న పిల్లలను రెండు గ్రూపులు - అనగా బిగినర్స్(4-6), ప్రైమెరీ(7-9) లుగా విభజించి వేరువేరుగా తరగతులు తీసుకొనుట వలన, పిల్లలు వారి తోటి వయస్సు వారితో కలసి ఈ పాఠములు సులభముగా అర్ధము చేసుకోగలుగుతారు.

**బిగినర్స్ (4-6) :** ఈ వయస్సు పిల్లలు చాలా హుషారుగా ఉంటారు కాని ఎక్కువ సేపు పాఠము వినలేరు. వీరు కేవలం 10-12 నిమిషాలు మాత్రమే మీరు చెప్పేది ఆలకించగలరు. వీరికి కథకు సంబంధించిన చిత్రాలు, వస్తువులు చూపిస్తూ చాలా క్లుప్తంగా బోధించాలి. ఈ పాఠాల్లో కలరింగ్ పేజీలు, ఆటలు, ఆక్టివిటీలు వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందింపబడినవి.

**ప్రైమరీ (7-9) :** ఈ వయస్సు పిల్లలు కూడా చాలా హుషారుగా ఉంటారు. ప్రశ్నలు వేస్తారు. వీరు 15-20 నిమిషాలు వరకు మీరు చెప్పేది ఆలకించగలరు. వీరు కథలకు చాలా మక్కువ చూపుతారు. వీరికి కూడా కథకు సంబంధించిన చిత్రాలు, వస్తువులు చూపిస్తూ బోధించాలి. లేనియెడల మీరు చెప్పేది వారు ఎక్కువ సేపు ఆలకించరు. ఈ పాఠాల్లో కలరింగ్ పేజీలు, ఆటలు, ఆక్టివిటీలు వారిని దృష్టిలో పెట్టుకొని రూపొందింపబడినవి.

ఆక్టివిటిలు, క్రాఫ్ట్స్, ఆబ్జెక్ట్ టాక్స్ కు సంబందించిన వస్తువులు / వనరులు మీకు అందుబాటులో లేకపోతే, మీకు వీలైనంతవరకు అందుబాటులో ఉన్న వాటిని వినియోగించుకొనవచ్చు. సమయమును, వనరులను దృష్టిలో పెట్టుకొని మీరు తరగతికొరకు సిద్దపడండి. (ఈ పుస్తకములోని కలరింగ్ పేజీలు, ఆక్టివిటీలు, కాపీలు తీసి పిల్లలకు ఇచ్చుటకు సమకూర్చబడినవి)

**<u>టీచర్ కొరకు సలహాలు</u>**

మీరు తరగతి కొరకు ప్రార్ధనాపూర్వకముగా సిద్ధపడుట మీకు, మీ పిల్లలకు దీవెనకరము. వచ్చే వారం బోధించే పాఠమును వారం మధ్యలో (అనగా బుధవారం) సిద్ధపడి, తిరిగి శనివారం నాడు దానిని నెమరువేసుకొనుట మంచిది. మీరు పాఠము కొరకు వారం మధ్యలో సిద్ధపడునప్పుడు దానికి నోట్సు రాసుకొనుట మంచిది. దీని నిమిత్తము మీరు ఒక నోట్సు గాని డైరీ గాని ప్రత్యేకముగా పెట్టుకొనుట మంచిది. మీరు తిరిగి శనివారం దానిని నెమరు వేసుకొనునప్పుడు అది మీకు చాలా ఉపయోగపడుతుంది. పిల్లలకు పాఠము బోధించునప్పుడు లెసన్ పుస్తకములో చూస్తూ బోధించరాదు. వార మంతా మీరు బోధించే పాఠం కోసం, తరగతి కోసం, ప్రతీ పిల్లవాని కోసం ప్రార్ధనలో జ్ఞాపకము చేసుకొనండి. అప్పుడు మీరు పిల్లలతో గడిపే సమయము వారికి, మీకు ఆశీర్వాదకరముగా ఉంటుంది.

**డోనా నిస్సీ**
చిల్డ్రన్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్
డొనాల్డ్ చర్చి

# సండే స్కూల్ పాఠాలు (Vol. 2)

## కిడ్స్ సండేస్కూల్ ప్లేస్


**<u>ఎడిటర్</u>**

డోనా నిస్సి

**<u>అనువాదం</u>**

మేరీ టేంజరీనా



© KSSP, August 2006
Translated with Permission

# పరిచయం - ప్రశంస

మీ చేతుల్లో ఉన్న 'సండే స్కూల్ పాఠాలు' రెండో వాల్యూం, 'కిడ్స్ సండేస్కూల్ ప్లేస్' వెబ్ సైట్ ద్వారా ఇంగ్లీషులో ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుత బాలల ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న సదుపదేశంగా నేను గుర్తిస్తున్నా. దీన్ని మన తెలుగు సంఘాల కోసం అందించాలనే భారంతో డోనా నిస్సి చేసిన ఈ ప్రయత్నాన్ని బహుగా ప్రసంశిస్తున్నా. దీన్ని అనువదించడంలో బహుగా ప్రయాసపడి సేవలను అందించిన మేరి టేంజరీనా అమూల్య మైన సహకారాన్ని అభినందిస్తూన్నా. డోనా ఎడిటింగ్, డిటిపి, ఈ పుస్తకాన్ని ఎంతగానో అందంగా తీర్చిదిద్దాయి. బైండింగ్ లో విజయ శేఖర్ గారి సహకారం ప్రశంసనీయం.

నూతన శైలిలో, ఆసక్తికరమైన విధానంలో అందించబడ్డా ఈ సండేస్కూల్ పాఠాలు మన సంఘాల్లో ఉపయోగించబడాలని, తద్వారా అనేక మంది బాల బాలికలు ప్రభువుకు చేరువ కావాలని ఆకాంక్షిస్తున్నా. త్వరలో మిగిలిన వాల్యూములు కూడా వెలుగులోనికి రావాలని ప్రార్ధిస్తున్నా. నూతన సంవత్సర ఆరంభంలో మొదటి వాల్యూం విడుదల చేయడం సంతోషం. ఇప్పుడు ఈ రెండో వాల్యూం సంఘాలకు అందించబడడం గూర్చి నేనెంతో సంతోషిస్తున్న. ఈ పాఠాలు మన సంఘాల్లోని బాలల పరిచర్యను బలపర్చును గాక!

దేవుడు మిమ్మును దీవించును గాక!

**బియ్యేస్ మోజెస్ కుమార్,** పి.హెచ్ డి.
కాన్ఫరెన్స్ సూపరింటెండెంట్
IPHC, సౌత్ ఇండియ

ఏమి లేదు.  మనము ఎలాగూ నటిస్తున్నాము గాబట్టి, చేపలు పట్టడానికి వెల్తున్నట్టు నటిద్దాం. మనము తినడానికి ముందు మనము రెండు మంచి చేపలు, ఐదు ‘నీటి రొట్టెలు’ పట్టుకోవాలి. రొట్టెలు కూడా నీటిలోనించే పట్టుకుంటాము కాబట్టి వాటిని నీటి రొట్టెలు అందాం.

ఒక్కొకరు వంతుల ప్రకారము దుప్పటి మీద గాలము వేయాలని చెప్పండి.  అప్పుడు క్రింద దగుకొనిన వ్యక్తి  ఆ గాలనికి ఏదైన ఒక చిత్రాని తగిలించి, గాలానికి ఏదో చిక్కిందని పిల్లవానికి తెలియులాగున,  గాలాన్ని  కదిలించాలి.  వారు ఐదు రొట్టెలు రెండు చేపలు పట్టుకున్న తరువాతే వారికి అల్పాహారము దొరుకుతుందని గుర్తుచేయండి. ముందు రెండు రొట్టెలు, ఒక చేపను తగిలించండి.  చివరి ఇద్దరు పిల్లలు ఆడేంతవరకు ఒక చేపను ఒక రొట్టెను మిగిల్చి ఉంచాలి. ఆందరికి అవకాశం దొరికిన తరువాత అల్పాహారము ఇచ్చి మొదలగు ప్రశ్నలు అడగండి:

1. ఎప్పుడైన మీరు నిజంగా చేపలు పట్టడానికి వెళ్ళారా?
2. చేపలు పట్టడానికి చాలా సమయం పడుతుందా లేక కొన్ని నిమిషాలలో పట్టవచ్చా?
3. మనకు రెండు చేపలు పట్టడానికి బాగానే సమయం పట్టింది. మరి ఐదు వేల మందికి సరిపడు చేపలు  పట్టడానికి ఎంత సమయం పడుతుంది?
4. ఐదు వేల మంది తినడానికి ఎన్ని చేపలు కావాలి?



# 1. యేసు ఐదు వేల మందికి ఆహారం పంచుట

**పాఠ్య ఉద్ధేశ్యము:**

దేవుడు మన ఆకలి తీర్చుటకు మనకు కావలసినది అనుగ్రహిస్తాడని ఈ పాఠం ద్వారా పిల్లలు తెలుసుకుంటారు.  ఎందుకంటే జీవాహారము ఆయనే.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

తరగతికి ఒక దుప్పటి తీసుకురండి.  తరగతి ప్రారంభముకాక మునుపు ఒక పిక్నిక్ బెడ్ షీట్ లా నేలపై పరచండి.  పిల్లలు వచ్చునప్పుడు దానిపై గుండ్రంగా కూర్చోబెట్టండి.  ఈ రోజు తరగతిలో మనము ఒక ఊహాకల్పితమైన పిక్నిక్ ను జరుపుకుందామని చెప్పండి. పిల్లలందరిని పిక్నిక్ కు సంభందించిన తినుబండారాల పేర్లు చెప్పమనండి.  ఉదాః ఆలూ చిప్స్, పాప్ కార్న్, పండ్లు మొదలగునవి.  ఒక నియమమేమిటంటే, ఒక సారి చెప్పిన పేరు మళ్ళీ చెప్పకూడదు.  పిల్లలు అన్ని పేర్లు చెప్పేంత వరకు కొనసాగించండి.  వారు బాగా చెప్పినందుకు అభినందించండి. ఒక వేళ ఇప్పుడు మీరు చెప్పినవన్నీ పిక్నిక్ కు తీసుకువచ్చినట్లైతే, మనమందరము తినడానికి అది సరిపోతుందా? (అవును).  కొద్ది సేపట్లో యేసు చేసిన ఒక పెద్ద పిక్నిక్ గురించి తెలుసుకుంటాం.

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**

జీవాహారము నేనే. - యోహాను 6:48

**బైబిలు కథ: (15 నిమి)**

<u>పరిచయం:</u>

యేసు రోగులను, వ్యాధిగ్రస్తులను స్వస్థపరచిన ప్రతిసారి జనులు ఎంతో ఆశ్చర్యపడేవారు. ఇంకా అనేక అనేక అద్భుతాలు చూచుటకు యేసు ఎక్కడికి వెళ్ళినా ఆయనను వెంబడించిరి. కొన్ని సార్లు, యేసు వెనుకకు తరిగి చూచినప్పుడు కొన్ని వందల మంది లేక వేల కొలది ప్రజులు ఆయనను వెంబడించడం చూచేవాడు.  ఒక వేళ మీరు ఆ సమయంలో జీవించివుంటే, యేసును వెంబడించిన చిన్న పిల్లలలో మీరు కూడా ఒకరైయుండేవారు.  ప్రజలందరితో పాటు మీరు కుడా చాలా గంటలు నడిచి వెంబడించిన తరువాత మీకు ఆకలి వేసివుండవచ్చు.

కాని మీరు ఎదైనా తినడానికి ఆర్డర్ చేసి వెంటనే తెప్పించుకోడానికి వీలయ్యేదికాదు. ఎందుకంటే అప్పట్లో రెస్టారెంట్ లు లేక హొటల్ లు ఉండేవి కావు.

ఈ రోజు మన కథలో చాల మంది ప్రజలు రోజంతా యేసుని వెంబడించి ఆకలిగొన్న సందర్భాన్ని చూస్తాము. కాని వారికందరికి ఇవ్వగలిగిన ఆహారం ఎవరి దగ్గర లేదు. దాని కోసం చాలా ఖర్చు కూడా అవుతుంది. అప్పుడు యేసు ఎమి చేసాడో చూద్దాం.

**వాక్య భాగము:** యోహాను 6:5-13

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. అంద్రెయ ఎవరి దగ్గర ఆహారం కనుగొన్నాడు? (ఒక చిన్న బాలుడు)
2. రెండు చేపలు ఎలా ఉన్నాయి? (చిన్నగా)
3. యేసు యొద్ద ఎంత మంది ప్రజలు ఉన్నారు? (ఐదు వేల మంది)
4. యేసు ప్రజలందరిని గడ్డి మీద కూర్చొమని చెప్పినప్పుడు, అది ఒక పిక్నిక్ లాగ అనిపిస్తుందా?
5. కేవలం రెండు చేపలు ఐదు రొట్టెలతో యేసు అందరికి ఆహారం ఇచ్చాడా? (అవును)
6. అందరు తిన్న తరువాత ఎన్ని గంపలు మిగిలాయి? (12 గంపలు)
7. ఒక వేళ నీవే ఆ చిన్న బాలుడివైతే ఇంటికి వెళ్ళాక నీ తల్లిదండ్రులకు ఎమి చెప్పేవాడివి?

**వినోద సమయం: (10 నిమి)**

చేపను పట్టావా? (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

యేసు ఐదు వేల మందికి ఆహారం పంచుట (ఆక్టివిటి)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

ఈ రోజు అల్పాహారముగా చేప ఆకారంలో ఉన్న ఎదైన తిను బండారములు ఇవ్వండి. దేవుడు మనకు ఎలప్పుడు రుచి కరమైన ఆహారమును ఇస్తున్నందుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తు ప్రార్థన ప్రారంభించండి. పిల్లలు తినుచుండగా - మనము అనేక రకాల ఆహారపదార్థాలను భుజిస్తాము కాని బైబిలు వాక్యము ఏమి చెప్పుతుందంటె, యేసును మన దేవునిగా మన జీవితంలోనికి ఆహ్వానించినప్పుడు, మనమాయన ప్రేమతో నింపబడి ఇక ఎన్నటికిని దానినుండి దూరము కాము.



**ముగింపు కార్యక్రమము:**

యేసును వెంబడించుట (ఆక్టివిటి)

'యేసు' వలె ఉండుటకు ఒక పిల్లవానిని ఎంచుకోండి. మిగిలిన వారిని అతని వెనుక వరుసగా నిలువబడమని చెప్పండి. 'యేసు'ను - "జీవాహారము నేనే, నన్ను వెంబడించండి" అని చెప్పమనండి. తరువాత 'యేసు' ఎలా నడిపిస్తే అలా అందరిని వెంబడించమనండి. ఉదా: కుర్చీల చుట్టూ, బల్ల క్రింద, గోడ వైపు..... ఒక నిమిషం లేక రెండు నిమిషాల తరువాత ఇంకొకరిని యేసు వలె ఉండమని చెప్పండి.

**వచ్చేవారం:**

యేసు చేసిన అద్భుతాలను గురించి ఇంకా తెలుసుకొనుటకు తిరిగి వచ్చే వారం రండి.

---

## చేపను పట్టావా? (ఆక్టివిటి)

**కావలసిన వస్తువులు :**

గాలపు చువ్వ **(fishing pole)** లేక పొడవు కర్ర

తాడు

బట్టల పిన్ను **(clothes pin)**

దుప్పటి (నీలం రంగు)

కత్తిరించిన ఆక్టివిటి చిత్రాలు



**సిద్ధపాటు :**

తరగతికి ముందు, కర్రకు తాడును కట్టి, తాడు చివర పిన్ను గాలములాగ తగిలించండి. తరగతిలోని పిల్లలకు సరిపడు ఆక్టివిటి చిత్రాలను, కత్తిరించి సిద్ధంగా ఉంచండి. మన్నిక నిమిత్తం చిత్రాలను కార్డు బోర్డునకు అతికించండి. దాగుకొనుటకు వీలుగా ఒక దుప్పటిని కొన్ని కుర్చీలపై పరచండి. ఎవరైనా ఒకరు కుర్చీల క్రింద దాగుకొని గాలమునకు వివిధ చిత్రాలను తగిలించాలి. ఈ ఆక్టివిటీ తరువాత అల్పాహారము ఇస్తే బాగుంటుంది.

**మీరు చేయవలసినదిలు :**

ఈ రొజంతా మనము యేసును వెంబడిస్తున్నట్లు నటిద్దాం. ఆయను వెంబడిస్తూ నాలుగు కొండలు, మూడు లొయలు మరియు ఆడవి చుట్టూ ప్రయాణించి చివరికి సముద్రపు ఒడ్డుకు వచ్చాం. ఇప్పుడు మనమందరం చాలా ఆకలిగొనియున్నాం. కాని మనకు తినడానికి

1 థెస్సలోనిక 5:18

మనము ప్రతీ విషయములో దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలని పిల్లలకు వివరించండి.

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. దేవుడు మనము తినడానికి కావలసిన ఆహారము ఇస్తాడా? (ఇస్తాడు)
2. మన అవసరతల కోసం మనం ఎవరిపై ఆధారపడాలి? (దేవుని మీద)
3. ఆయన చేసిన వాటన్నిటికి మనము దేవునికి ఏమి చెల్లించాలి? (కృతజ్ఞతాస్తుతులు)

**వినోద సమయం: (10 నిమి)**

కృతజ్ఞతార్పణ బుట్ట (క్రాఫ్ట్)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

కృతజ్ఞత చూపుట (ఆక్టివిటీ)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

దేవుడు మన కనుగ్రహించిన వాటన్నిటిని బట్టి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన ప్రారంభించండి.


**వచ్చేవారం:**

వచ్చే వారం యేసు గురించి ఇంకా తెలుసుకొనుటకు తిరిగి రండి.

---

## టర్కీ వేట

***ఇది పిల్లలు ఒపికతో జట్టుగా కూడి పని చేసే వినోదకరమైన ఆట***



**కావలసిన వస్తువులు:**

టర్కీ పజిల్ ముక్కలు

జంతువు ముక్కలు


టర్కీ చిత్రము

జిగురు

**సిద్ధపాటు:**




ఈ క్రింది ఆకారాల్లో అవసరమైన చిత్రములను తయారుచేసుకొనవచ్చు.



## యేసు ఐదు వేల మందికి ఆహారం పంచుట (ఆక్టివిటి)

*క్రింది చిత్రాలను గీత సహాయంతో జతపరచండి.*






# 2. కృతజ్ఞతార్పణ

**పాఠ్య ఉద్దేశ్యము:**

ఈ పాఠము ముగించిన తరువాత, దేవుడు మనకు అనుగ్రహించిన ప్రతిదానిని గురించి నిజమైన కృతజ్ఞతలు ఎలా చెల్లించవలెనో పిల్లలు నేర్చుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

టర్కీ వేట (ఆట)

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**

'ప్రతీ విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము.' 1 థెస్సలోనిక 5:16-18

పిల్లలకు 'ప్రతీ విషయమునందు' అంటే ఏమిటో వివరించండి. మనము కృతజ్ఞతలు ఏ విషయాలలో అర్పించాలో అడగండి.

**బైబిలు కథ: (15 నిమి)**

దేవుడు మన అవసరతలలో ఏ విధంగా సహాయం చేయగలడో తెలియజేసే కొన్ని బైబిలు వచనాలు చూద్దాం. దేవుడు మనకు అనుగ్రహించిన ప్రతిదానిని గురించి నిజమైన కృతజ్ఞతలు చెల్లించాలని తెలుసుకుంటాం.

**వాక్య భాగము:**

మత్తయి 6:25,26

ఈ వచనాలు మనము ఆహారము గూర్చి గాని వస్త్రాల గురించి గాని చింతించకూడదని చెప్తున్నాయని వివరించండి. బబిలు ఏమి చెప్తుందంటే దేవునికి మన అవసరాలు తెలుసు కాబట్టి వాటన్నిటిని మనకు అనుగ్రహిస్తారు.

1 తిమోతి 6:17

ఈ వచనాలు ఏమి చెపుతున్నాయంటే, మన అవసరతల కోసం దేవుని మీద తప్ప మరి దేని మీద అదారపడకుడదు.

## కృతజ్ఞతార్పణ బుట్ట (క్రాఫ్ట్)

**కావలసిన వస్తువులు:**



ప్రతీ ఒక్కరికి సరిపడు పేపర్ ప్లేట్స్

రంగు చార్టు

స్టేప్లర్, టెప్

క్రేయాన్స్

ఆహారపు చిత్రాలు

**సిద్ధపాటు :**

చిన్న పిల్లల కోసం ముందుగానే బుట్టలు తయారు చేసి ఉంచండి. సూచనల ఆదారంగా పెద్ద పిల్లలు దానిని తయార చేయవచ్చు. ప్రతి ఒక్కొరికి సరిపడు బుట్టలు తయారు చేయండి. తరువాత ఆహారపు చిత్రాలను కత్తిరంచండి.

**పిల్లలు చేయవలసినది:**

పిల్లలందరికి బుట్టలు ఇచ్చిన తరువాత వారికి ఇష్టమైన విధంగా రంగులు వేయడానికి క్రేయాన్స్ ఇవ్వండి. తరువార మీరు గదిలోని వేరు వేరు ప్రాంతాలలో ఆహారపు చిత్రాలను గుంపులుగా ఉంచండి. ఉదా: చేపలన్నీ ఒక వైపు, ద్రాక్షాలన్నీ ఒక వైపు ...ఇలా మొదలగునవి ఉంచండి. తరువాత పిల్లలందరిని ఒక ప్రదేశము నుండి మరో ప్రదేశానికి వెళ్ళి ప్రతీ గుంపులోనుండి ఒక చిత్రాన్ని వారి బుట్టలో పెట్టుకోడానికి తిసుకోమని చెప్పండి. వాటన్నిటిని సమకూర్చిన తరువాత, చిత్రాలన్నిటిని బుట్టలో టేప్ తో అతికించమని చెప్పండి. ఈ విధంగా దేవుని అద్భుతమైన ఈవులతో వారి వారి బుట్టలను నింపడం వారికి ఎంతో ఆనందాన్నిస్తుంది.

**మీరు చెప్పవలసినది:**


మన దేవుడు అద్భుతమైన దేవుడు. మన యెడల చాలా శ్రద్ధ కలవాడు. దేవుడు మనము బ్రతకడానికి కావలసినవన్నీ అనుగ్రహిస్తున్నాడు. రకరకాల రుచికరమైన ఆహారాన్ని కూడా ఇస్తున్నాడు. బైబిలు ఇలా చెప్తుంది ... 'ఆయన ఆకాశమునుండి మీకు వర్షమును, ఫలవంతములైన ఋతువులను దయచేయుచు, ఆహారమునను గ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపును.' అపో 14:17





తరగతి ముందు మూడు పేజీలలో ఉన్న భాగాలన్నిటిని కత్తిరించి ఉంచండి. గదిలో పిల్లలకు అందుబాటుగా ఉన్న ప్రాంతాలలో వాటిని దాచండి. పూర్తి చేసిన టర్కీ చిత్రాన్ని అతికించడానికి ఒక పెద్ద కాగితం లేక కార్డ్ బోర్డును ఉపయోగించండి.

**మీరు చేయవలసినది:**

పిల్లలు కూడు కొన్నప్పుడు దాచిపెట్టిన భాగాలను వెతికి వారికి దొరికినవన్నీ మీకు ఇవ్వమని చెప్పండి. పిల్లలు టర్కీ శరీర భాగాలే కాకుండా, ఇతర జంతువుల భాగాలు కూడా కనుగొంటారు. పిల్లలు ఒకొక్క భాగం మీకిస్తుండగా, అది ఎక్కడ ఏ స్థానంలో సరిపోతుందో చూపించండి, లేదా సోరీ! ఇది టర్కీ భాగము కాదు, ఇది ............... అని చెప్పండి. ఈ పజిల్ పూర్తి చేసిన తరువాత, దేవుడు మనకు అనుగ్రహించిన వాటిని బట్టి ఏ విధంగా కృతజ్ఞతలు చెల్లించాలో, ఆయన ఆశీర్వాదాలు పొందడానికి మనము ఏమి చేయాలో చర్చించండి. ఈ క్రింది ఆకారాల్లో అవసరమైన చిత్రములను తయారుచేసుకొనవచ్చు.





















**చిత్రం 7** -  మీకు కావలసినవి దొరకనప్పుడు ఏడవడము  కృతజ్ఞతతో ఉండడం కాదు.

**చిత్రం 8** -  ఈ అబ్బాయి విచారంగా ఎందుకు ఉన్నాడు? మన ద్వారా ఇతరులను సంతోషపెట్టడం, కృతజ్ఞత  చూపించడం.

మనము సంతోషముగా ఉండడం దేవుడు కొరుతున్నాడని వివరించి ఈ ఆక్టివిటిని ముగించండి.  మనము ఆనందించడానికి దేవుడు మనకెన్నో ఈవులను అనుగ్రహిస్తున్నాడు. వాటికి కృతజ్ఞతను మన ప్రవర్తన ద్వారా చూపిస్తాం. దేవుని ఆశీర్వాదాలను ఎంచని వారు సంతోషముగా ఉండరు.





స్టెప్ 1



స్టెప్ 2





స్టెప్ 3




స్టెప్ 4


<u>బుట్టలో ఆహారపు చిత్రాలు ఈ రీతిగా తయారు చేయవచ్చు:</u>
















## కృతజ్ఞత చూపుట (ఆక్టివిటి)

*ఈ ఆక్టివిటిలో పిల్లలు కృతజ్ఞతతో ప్రవర్తించేవారిని గుర్తిస్తారు.*



కావలసిన వస్తువులు :
తరగతికి సరిపడు ఆక్టివిటి పేజీలు

**తరగతిలో మీరు చేయవలసినది:**

ఆక్టివిటి షీట్లు అందరికి ఇచ్చి, అక్కడ ఉన్న చిత్రాలలో కృతజ్ఞత కలిగిన అమ్మాయి లేక అబ్బాయి చిత్రం చుట్టూ గీత గీయమని చెప్పండి. కృతజ్ఞత చూపని చిత్రాలకు 'X' గీయమని చెప్పండి. అందరూ ముగించిన తరువాత ప్రతి చిత్రం గూర్చి చర్చించి మనము ఏయే విధానాలలో కృతజ్ఞత కలిగి ఉండవచ్చు అను విషయాలను చర్చించండి.

**చిత్రం 1** - జగడమాడడం స్వార్థాన్ని సూచిస్తుంది. ఒక వేళ మనము దేవుడు మన కిచ్చిన వాటియందు కృతజ్ఞత కలిగియుంటే మనము జగడమాడము.

**చిత్రం 2** - మనకు కావలసినది దొరకనప్పుడు ముభావంగా ఉండటం కృతజ్ఞత కలిగియుండుట కాదు. మనము సంతోషముగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు.

**చిత్రం 3** - మీ తల్లిదండ్రులతో లేక పెద్దలతో ఆనందంగా సమయాన్ని గడపడం ద్వారా మీరు కృతజ్ఞతను చూపవచ్చు.

**చిత్రం 4** - ఏ ఫిర్యాదు చేయకుండా మీకిచ్చిన ఆహారం తినడం కృతజ్ఞత చూపడం.

**చిత్రం 5** - రాత్రి మీరు ప్రార్థన చేసేటప్పుడు ఎన్నో వాటికోసం దేవుని కృతజ్ఞతలు చెల్లించవచ్చు.

**చిత్రం 6** - మీ వస్తువులను జాగ్రత్త చేయడం ద్వారా కృతజ్ఞత చూపించవచ్చు.

## గ్రుడ్డితనము (ఆక్టివిటి)

*ఈ ఆక్టివిటి ద్వారా పిల్లలు గ్రుడ్డితనము వల్ల కలిగే కష్టాలను తెలుసుకుంటారు.*

**కావలసిన వస్తువులు:**



కళ్ళ గంతలు
చిన్న ఆటవస్తువు లేక బొమ్మ
కొన్ని కాళీ ప్లాస్టిక్ కప్పులు
వాలెంటీర్ గా ఒక పెద్దవారు

**సిద్ధపాటు:**

తరగతికి ముందు ఒక పెద్దవారిని వాలెంటీర్ గా ఏర్పాటు చేసుకొనండి.

తరగతిలో మీరు చేయవలసినది:



గ్రుడ్డితనం వల్ల ఒక వ్యక్తి తన జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొనవలసి వస్తుంది. ఆ కష్టాలను అధిగమించడం వారు తప్పకుం డా నేర్చుకొవాలని పిల్లలకు వివరించండి. ఈ ఆక్టివిటిలో తరగతి అంతా కలిసి గుడ్డివానిగా ఉన్న వాలెంటియర్‌కు అక్కడున్న వస్తువులను తీసుకోడానికి సహాయం చేస్తారు. వాలెంటియర్ కళ్ళకు గంతలు కట్టుకొని ఉండాలి. ఒక బల్లపై వస్తువులన్ని పెట్టండి. వాలెంటియర్ బల్ల ఎదురుగా ఒక కుర్చీలో కూర్చోవాలి. తరగతిలోని వారంతా కళ్ళకు గంతలు కట్టుకున్న వ్యక్తికి అక్కడున్న బొమ్మను తిసుకొనుటలో సహాయం చేస్తారు. మొదటి సారి వాలెంటియరు చేతులు త్వరగా కదిపి కప్పులు క్రింద పడిపోయేలాగ చేయవచ్చు. కనుక పిల్లలు అతని చేతులు మెల్లగా కదపమని చెప్పమనండి. (పిల్లలు వాలెంటియర్ చేతులకు తగులకుండా జాగ్రత్త పడమని చెప్పండి. ఎందుకంటే అనుకోకుండా వారికి అతిని చేయి తగలవచ్చు.)

ఈ విధంగా కొద్ది నిమిషాలు వాలెంటియర్ కు బొమ్మను పట్టుకోవడంలో సహాయం చేయడానికి పిల్లలకు సమయం ఇవ్వండి. తరువాత పిల్లలను మొదలగు ప్రశ్నలు ఆడగండి.


1. గ్రుడ్డి వానిగా ఉండడం ఎలా ఉంటుందని మీరు అనుకుంటున్నారు?
2. పుట్టుగ్రుడ్డి వానిగా ఉండడం ఎలా ఉంటుంది?



## ఎవరు కృతజ్ఞత చూపుతున్నారు?



యేసు యొక్క అద్భుతములు

# 3. యేసు గుడ్డివానిని స్వస్థపరచుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తున్నాడని, మనకు ఏ సమస్య వచ్చినా ఆయన మన జీవితాలలో కార్యాలు చేయాలని కోరుతున్నాడని పిల్లలు ఈ పాఠము ద్వారా తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

పిల్లలు ఆక్టివిటి చేసే బల్లపై ఒక న్యూస్ పేపర్ పరచండి. అందరూ వచ్చినప్పుడు వారికి ఒకేరకమైన రెండు చిత్రాలు రంగులు వేయడానికి ఇవ్వండి. ఆ చిత్రాలలో ఒక దానిని కళ్ళు మూసుకొని, మరొకటి కళ్ళు తెరచి రంగులు వేయమని చెప్పండి. వారు దానిని పూర్తి చేసిన తరువాత ఒక వేళ మనము గుడ్డివారమైతే, ఏయే పనులు చేయడానికి కష్టంగా ఉండేవో అడగండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

కంఠత వాక్యం: (7 నిమి)

అందుకాయన - నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనను. మత్తయి 22:37

**బైబిలు కథ: (15 నిమి)**

పరిచయం:

ఈ రోజు కథ ఒక పుట్టు గుడ్డివాని గురించి. ఆ వ్యక్తి గుడ్డివానిగా పుట్టడం అతడు చేసిన పాపము వల్లకాని అతని తల్లిదండ్రులు చేసిన తప్పిదముల వల్లకాని కాదు అని యేసు చెప్పెను. ఆ వ్యక్తి జీవితంలో కార్యము చేయడానికి అతని గుడ్డితనాన్ని వాడుకున్నాడు.

**వాక్య భాగము:** యోహాను 9:1-12

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. ఈ రోజు కథలో ఉన్న వ్యక్తి ఎప్పటి నుండి గుడ్డివాడు? (పుట్టుక నుండి)



2. ఏసు ఉమ్ముతో ఏమి చేసాడు? (మట్టి బురద)
3. యేసు ఆ బురదతో ఏమి చేసాడు? (గుడ్డి వాని కన్నులకు పూసాడు)
4. యేసు, గుడ్డివానిని తన కళ్ళు ఎక్కడ కడుగుకొనమన్నాడు? (సిలోము అనే కోనేటిలో)
5. యేసు చెప్పిన ప్రకారం చేసినప్పుడు ఏమి జరిగింది? (ఆ వ్యక్తి స్వస్థపడి మొట్టమొదటి సారిగా చూడగలిగాడు)
6. ఆ వ్యక్తి మొదటిగా సారిగా అతని కుటుంబాన్ని, తన స్నేహితులను మరియు చుట్టు ఉన్న ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలిగాడు. మరి ఆయన సంతోషించాడా? (అవును చాలా సంతోషించాడు)
7. ప్రజలు అతడు ఎలా స్వస్థపడ్డాడని అడిగినప్పుడు ఆ వ్యక్తి ఏమి చెప్పాడు? (యేసు అతనిని స్వస్థపరచాడని చెప్పాడు)

**వినోద సమయం: (10 నిమి)**

గ్రుడ్డితనము (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

నీవు దేవునికి ప్రత్యేకము (ఆక్టివిటి)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

ఈ రోజు అల్పాహారముగా 'నీవు దేవునికి ప్రత్యేకము' ఆక్టివిటిలో ఉపయోగించిన పండ్లు ఇవ్వండి. వారు తినుచుండగా దేవుని దష్టిలో వారు ఏ విధంగా ప్రత్యేకముగా ఉన్నారో చర్చించండి.

**ముగింపు కార్యక్రమము:**

ఈ రోజు కూడా చాలా మంది గుడ్డివారిగా ఉన్నారు కాని దానిని వారు ఎరుగరు. ఎందుకంటే వారు ఆత్మీయంగా గుడ్డివారు. ఆత్మీయంగా గుడ్డివారిగా ఉన్న ప్రజలు దేవుని లెక్క చేయరు.

**వచ్చేవారం:**

యేసు యొక్క అద్భుతాల గురించి ఇంకా తెలుసుకొనుటకు వచ్చేవారం తిరిగి రండి.

## నిశ్శబ్దమై ఊరకుండుము (ఆక్టివిటి)

*ఇది వినోదాన్నిచ్చే ఒక ఊహాకల్పితమైన ఆక్టివిటి*



**కావలసిన వస్తువులు :**

దుప్పట్లు

**సిద్ధపాటు :**

మీ తరగతి పరిమాణము బట్టి ఒకటి లేదా రెండు దుప్పట్లు నేలపై పరవండి. పిల్లలు వాటిని పడవల్లా ఊహించాలి.

**మీరు చేయవలసినది :**

పిల్లలమదరిని దుప్పట్లో కూర్చోబెట్టండి. వారిలో ఒకరిని యేసు వలె ఉండమని చెప్పండి. అందరూ కూర్చున్న తరువాత యేసు వలె ఉన్న పిల్లవానిని అందులో పండుకొనమని చెప్పండి. యేసు వలె ఉన్న పిల్లవాడు 'మేలుకొనండి!' అని అరిచినప్పుడు లేవాలి.

తరువాత టీచరు పిల్లలకు యేసు పడవలో నిద్రిస్తున్నప్పుడు తుఫానులో శిశ్యులు ఎదుర్కొన్న పరిస్థితులను వివరించండి. (మార్కు 4:35-41) పిల్లలు తుఫానులో ఇరుక్కున్నట్టు నటిస్తూ తమ దేహాలను ఇటూ అటూ ఊపాలి. కొంత సమయం తరువాత 'మేలుకొనండి!' అని అరవాలి. అప్పుడు యేసు వలె నటించే పిల్లవాడు లేచి తుఫానుకు 'నిశ్శబ్దమై ఊరకుండుము' అని చెప్పాలి. అప్పుడు అందరు ఊగడం ఆపివేసి 'హుర్రే' అని అరవాలి.

ఇంకొకరిని యేసు వలె నటించమని చెప్పి కథను మళ్ళీ వివరించి, ముందు చేసిన విధముగా తిరిగి నటించాలి. మరో వినోద ఆక్టివిటి చేసేంతవరకు దీనిని కొనసాగించాలి.

చివరిగా, మనము దేనికిని భయపడవలసిన అవసరం లేదు. అది తుఫానే గాని చీకటే గాని మరి దేనికి భయపడవలసిన అవసరం లేదు. ఎందుకంటె యేసు ప్రభువు మనకు ఎల్లప్పుడు తోడుగా ఉంటాడని వివరించండి.




3. ఒక వేళ మీరు పుట్టు గ్రుడ్డి వానిగా ఉండి యేసు మిమ్మలను స్వస్థపరిచితే మిరు ఎంత సంతోషించేవారు!

---

## నీవు దేవునికి ప్రత్యేకము

దేవుడు ప్రజలందరిని వేరు వేరుగా సృష్టించాడు, కాని ఆయన దష్టిలో మనమందరము ప్రత్యే.



కావలసిన వస్తువులు:

తరగతికి సరిపడు కమలా పండ్లు

తరగతిలో మీరు చేయవలసినది:

పండ్లన్ని ఒక బుట్టలో లేక సంచిలో లేక గిన్నెలో వేయండి. ఒక్కొక్కరిని ఒక కమలా పండు తీసుకొని తిరిగి వారి స్థలాలకు వెళ్ళి కూర్చొమని చెప్పండి. వారి పండ్లను తినకుండా, మరకలు పడకుండా, నలిపి వేయకుండా జాగ్రత్తగా ఉంచుకోమని చెప్పండి. కమలా పండ్లు అందరికి అందిన తరువాత వాటిని జాగ్రత్తగా పరిశోధించమని చెప్పండి. వారి పండును ఇతర పండ్లనుంచి పసిగట్టుటకు వీలుగా ఏవైనా గుర్తులను కనుగొనాలని చెప్పండి. కొన్ని నిమిషాల తరువాత అందరి దగ్గర నుండి తీసుకొని తిరిగి బల్లపై పెట్టాలి. పిల్లలు బల్ల దగ్గరకు వచ్చి వారు ముందు తీసుకొనిన పండునే మళ్ళి తీసుకోగలరేమో చూడండి.

మీరు చెప్పవలసినది:

ఈ కమలా పండ్లలాగే మనము కూడా వేరు వేరుగా ఉన్నాము. ఏదైతేనేం మన మందరం దేవుని చేత సృష్టంపబడ్డాం. మరియు ఆయనకు మన ప్రతీ ఒక్కరి గురించి నడినెత్తి నుండి అరికాళ్ళ వరకు, మన లోపల బయట అంతా తెలుసు. దేవునికి మన గురించి సమస్తము తెలుసు. ఆయన మనలను ఎన్నడు కలవరపెట్టడు. మనం ఆయనకు ప్రత్యేకమైన వారము మరియు ఎవరు ఎలా ఉన్నా, ఏమి చేసినా మనము ఒకరి యెడల ఒకరము ప్రేమ కలిగియుండాని దేవుడు కోరుతున్నాడు. ఎవరు తిన్నాకాని కమలా పండు తియ్యగానే ఉంటుంది. అదే విధంగా, ఎవరు ఎలా ఉన్నా మనము ఇతరుల పట్ల మంచిగా ప్రవర్తించాలి. అందరం కలిసి కమలాపండ్లును తిందాం. (గమనిక: చిన్న పిల్లలు పండ్లపై రకరకాల ముఖచిత్రాలు గీయడం ద్వారా గుర్తుపట్ట వచ్చు.)

యేసు యొక్క అద్భుతములు

# 4. యేసు తుఫానును గద్దించుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

మనకు ఎప్పుడు సహాయం అవసరమైనా యేసు మనకు సహాయం చేస్తాడని పిల్లలు ఈ పాఠము ద్వార తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

పడవలు గీసి రంగులు వేయుటకు పిల్లలకు ఒక కాగితము, రంగు పెన్సిల్లు ఇవ్వండి. సెలవుల్లో వారు ఎలాంటి పడవలో ప్రయాణం చేయడానికి ఇష్టపడతారో సృజనాత్మకముగా ఆలోచించి దాని చిత్రము గీయమనండి. ఆందరు గీసిన తరువాత ఈ ప్రశ్నలు అడగండి.

1. ఒక వేళ వారి పడవ మహా సముద్రములో ఉన్నప్పుడు పెద్ద తుఫానులో చిక్కుకుంటె ఏల ఉండేదో అడగండి.
2. వారు భయపడేవారా?
3. వారి పడవకు ఏమైనా హాని కలిగేదా?
4. వారు ఏం చేసేవారు? వారికి ఎవరు సహాయం చేసేవారు?

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**

నాకు భయము సంభవించు దినమున నిన్ను ఆశ్రయించుచున్నాను. కీర్త 56:3 యేసు మనకెల్లప్పుడు తోడుగా ఉంటాడు, మనము భయపడినప్పుడు ఆయన యందు నమ్మకముంచితే దానిని అధిగమించడానికి ఆయన సహాయం చేస్తాడు.

**బైబిలు కథ: (10 నిమి)**

<u>పరిచయం:</u>

ఎప్పుడైనా మీరు భయపడ్డారా? యేసు శిష్యులు కూడా భయపడినట్లు ఈ రోజు కథలో చూస్తాం. వారు మహా సముద్రం మధ్యలో చిన్న పడవలో ఉన్నారు.



బహుశ ఈ రోజు మీరు వేసిన పడవలాంటిదే అయిఉండవచ్చు. శిష్యులలో చాలామంది జాలరులు ఉన్నారు. వారికి చిన్నపాటి తుఫానులు అలవాటే. కాని వారు ఇప్పుడు మిక్కిలి భయపడ్డారు ఎందుకంటే అది చాలా భయంకరమైన తుఫాను. అయినా వారు భయపడే అవసరం లేదు. ఎందుకో మీకు తెలుసా? దాని గురించి ఈ రోజు కథలో తెలుసుకుందాం.

**వాక్య భాగము:** మార్కు 4:35-41

ఇది బైబిలులోని ఒక అద్భుతమైన సంఘటన. సంభాషణ విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించి రకరకాల స్వరాలను ఉపయోగించి కథను చెప్పండి. పిల్లలకు ఈ కథను కళ్ళకు కట్టినట్టుగా వివరించండి.

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. శిష్యులందరు ఎందుకు భయపడ్డారు? (పెద్ద తుఫానుకు)
2. తుఫాను వచ్చినప్పుడు యేసు ఏమి చేస్తున్నాడు? (నిదురపోతున్నాడు)
3. తుఫానును ఆపడానికి యేసు ఏమి చెప్పాడు. (నిశ్శబ్దమై ఊరకుండుము)
4. మీరే ఆ పడవలో ఉన్నట్లైతే భయపడేవారా? ఎందుకు?
5. యేసు వారితో పాటు పడవల ఉన్నప్పుడు వారు దేనిగురించియైనా చింతించవలసిన అవసరము ఉందా? (లేదు)

**వినోద సమయం: (10 నిమి)**

నిశ్శబ్దమై ఊరకుండుము! (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (8 నిమి)**

ఇక భయాలు లేవు (ఆక్టివిటి)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

**ముగింపు కార్యక్రమము:**

వేక్ మి అప్ (పాట)

**వచ్చేవారం:**

యేసు బోధించిన ఉపమానములను గురించి తెలుసుకొనుటకు తిరిగి వచ్చే వారం రండి.

# 5. విత్తువాని ఉపమానము

**పాఠ్య ఉద్దేశ్యము:**
మనము శారీరకంగా మరియు ఆత్మీయంగా ఎదగాలని దేవుడు కోరుతున్నాడని పిల్లలు ఈ పాఠం ద్వారా నేర్చుకుంటారు.

పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)
పిల్లలు వచ్చునప్పుడు, ఒక్కొకరిని పేరు పేరున పలకరించండి. ప్రతీ ఒక్కరికి ఒక విత్తువాని ఉపమానము కలరింగ్ పేజీ, క్రేయాన్స్ ఇవ్వండి. నిశ్శబ్దంగా వారిని పని చేయమని చెప్పండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**
శరీరసంబంధమైన సాధకము కొంచము మట్టుకే ప్రయోజనకరమవును గాని దైవభక్తి ఇప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమౌను.
1 తిమోతి 4:8

దేవునిని ఘనపరచే జీవితం జీవించడం ప్రతీ విషయములోను లాభదాయకము అని పిల్లలకు వివరించండి.

**బైబిలు కథ: (15 నిమి)**
మనము శారీరకంగా ఆత్మీయంగా ఎదగడానికి దేవుడు ఎన్నో విధాలుగా సహాయం చేస్తాడు. అలాగే దేవుడు మొక్కలు, పశువులు ఎదగడానికి కూడా సహాయం చేస్తాడు. అవి మన ఎదుగుదలకు సహాయపడతాయి. ఈ రోజు కథలో కొన్ని విత్తనాలు ఎదగడానికి ఎదుర్కొన్న ఇబ్బందులు చూస్తాం. గనుక ఆశక్తితో విని చివరిగా ఆ చిన్న విత్తనాలు ఏమౌతాయో చూద్దాం.

**వాక్య భాగము:** మత్తయి 13:3-33
కథను వివరిస్తుండగా వాటికి సంబంధించిన చిత్రపటాలను చూపించండి.



## ఇక భయాలు లేవు (ఓబ్జెక్ట్ టాక్)

*ఈ ఓబ్జెక్ట్ టాక్ ద్వారా మన భయాలన్నీ అదృశ్యమతాయని పిల్లలు చూసినప్పుడు ఎంతో ప్రోత్సహింపబడతారు.*

కావలసిన వస్తువులు :
మూత ఉన్న చెప్పుల డబ్బా
కత్తెర
చార్ట్
కాగితం
స్కెచ్చులు (మార్కర్లు)




సిద్ధపాటు :
ఒక చేప్పుల డబ్బా తీసుకొని దాని మూతకు, కాగితం మడిచి వేయడానికి వీలుగా ఒక రంధ్రం చేయండి. మూత క్రింది భాగంలో చార్టును ఒక జేబులా అతికించండి. అప్పుడు మీరు వేసే కాగితం ముక్కలు చేప్పుల డబ్బాలో కాకుండా ఆ జేబులోకి వెళ్తాయి. ఈ ఓబ్జెక్ట్ టాక్ ఇంకా ఆశక్తికరముగా ఉండేలానున చెప్పుల డబ్బాను అలంకరించండి.

తరగతిలో మీరు చేయవలసినది :
పిల్లలకు ఉండే కొన్ని భయాలను చెప్పూతూ వాటన్నిటిని కాగితాల మీద వ్రాసి 'ఇక భయాలు లేవు' డబ్బాలో వేయండి. తరవాత మూత తెరిచి అవన్నీ మాయమైపోయినట్లు చూపించండి. (అవి జేబులో ఉంటాయి కాబట్టి మూత తీసేటప్పుడు పిల్లలకు ఆ జేబు కనబడకుండా జాగ్రత్త పడండి.) మనం యేసు నందు విశ్వాసం ఉంచినప్పుడు ఆ భయాలన్నీ తీసివేస్తాడని చెప్పండి.

మీరు చెప్పవలసినది :
ఇక్కడ నా దగ్గర 'ఇక భయాలు లేవు' డబ్బా ఉంది. ఈ డబ్బా మన భయాలన్నిటిని మాయం చేస్తుందని మీకు తెలుసా?

1. మీరు ఎప్పుడైనా చీకటిలో భయపడ్డారా? ఆ భయాన్ని డబ్బాలో వేద్దాం.
2. మీరు ఎప్పుడైనా తప్పిపోయారా?

3. మీరు చాలా సేపు ఉండవచ్చింది. అప్పుడు మీరు ఇబ్బంది పడ్డారా? ఈ ఇబ్బందిని డబ్బాలో వేద్దాం.
4. మీరు ఎప్పుడైనా బాత్రూమ్ లోకి వెళ్ళడానికి భయపడ్డారా? అది కూడా దీనిలో వేసేద్దాం.
5. మీలో ఎవరనా నీళ్ళలో దూకడానికి భయపడతారా? దీన్ని కూడా వేసేద్దాం.
6. కొందరు కుక్కలంటె భయపడతారు, అనారోగ్యం అంటె భయపడతారు, ఇంజెక్షన్ చేయించుకోవాలంటె భయపడతారు. వాటన్నిటిని కూడా ఇందులో వేసేద్దాం.

ఇప్పుడు ఈ డబ్బా తెరిచి అందులో ఎన్ని భయాలు, చెడ్డభావాలు ఉన్నాయో చూసే సమయమైయింది. (మూత జాగ్రత్తగా తెరిచి అవన్ని మాయమైపోయినట్లు కనబడేలా చేయండి.)

డబ్బాలో వేసిన కాగితాలు నిజంగా మాయమైపోలేదని అది కేవలం ఒక చమత్కారమని (ట్రిక్) పిల్లలకు వివరించండి. మనం భయపడినప్పుడు దేవుడు నిజంగా మన భయాలను పారదోలుతాడు. కాని అది చెమత్కారం కాదు. ఆయన మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు గనుక మన భయాలన్నిటిని దూరం చేస్తాడు. మనం చేయాల్సినదంతా ఆయనను ఆడగటమే.

---

## 'వేక్ మి అప్' (పాట)

(Sung to the tune of "London Bridge is Falling Down")



Wake me up and use my hands,
Clap, clap, clap; Clap, clap, clap. *(clapping hands)*
Wake me up and use my hands,
To serve Lord Jesus.

Wake me up and use my feet,
Stomp, stomp, stomp; Stomp, stomp, stomp. *(stomping feet)*
Wake me up and use my feet,
To serve Lord Jesus.




Wake me up and use my ears,
Shhh, shhh, shhh; Shhh, shhh, shhh. *(fingers to lips)*
Wake me up and use my ears,
To serve Lord Jesus.


Wake me up and use my eyes,
Rub, rub, rub; Rub, rub, rub. *(rubbing eyes)*
Wake me up and use my eyes,
To serve Lord Jesus.

Wake me up and use my mouth,
Hallelujah; Hallelujah. *(singing out loud)*
Wake me up and use my mouth,
To serve Lord Jesus.

ముండ్ల పొదలలో
పడ్డా విత్తనాలు



మంచి నేలను
పడ్డా విత్తనాలు





చర్చించవలసిన ప్రశ్నలు:

1. మొదటి విత్తనాలు ఎక్కడ పడ్డాయి? (అవి త్రోవ ప్రక్కన పడ్డాయి. పక్షులు వచ్చి వాటిని తినివేసాయి.)
2. రెండవ విత్తనాలు ఎక్కడ పడ్డాయి? (అవి రాతి నేలలో పడ్డాయి. సూర్యుడు ఉదయించినప్పుడు అవి మాడిపోయాయి.)
3. మూడవ విత్తనాలు ఎక్కడ పడ్డాయి? (అవి ముళ్ల పొదలలో పడ్డాయి. ముళ్ల పొదలు ఎదిగి వాటిని అణిచివేసాయి.)
4. నాల్గవ విత్తనాలకు ఏమయింది? (అవి మంచి నేలను పడి ఫలించాయి.)
5. మనము శారీరకంగా ఎదగడానికి ఏవి సహాయపడతాయి? (మంచి ఆహారం, వ్యాయామం, సరిపోవునంత విశ్రాంతి.)
6. శారీరకంగా మనకు మంచివి కానివి ఏవి? (పొగ త్రాగడం, మత్తుపదార్థాలు సేవించడం)
7. మనము ఆత్మీయంగా ఎదగడానికి ఏవి సహాయపడతాయి? (చర్చికి, సండే స్కూల్ కి వెళ్ళడం, ప్రార్థన చేయడం, దేవుని ఆరాధించడం )

వినోద సమయం: **(10** నిమి)

ఎదుగుదలకు సహాయం (ఆక్టివిటి)

ప్రత్యామ్నాయ వినోద సమయం: **(10** నిమి)

ఆత్మీయ ఎదుగుదలకు సహాయపడే విత్తనాలు (క్రాఫ్ట్)


ముగింపు ప్రార్థన / అల్పాహారము: **(10** నిమి)

దేవుని ప్రేమా కనికరముల కొరకు, మనము ఎదగడానికి ఆయన చేస్తున్న సహాయం కొరకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన ప్రారంభించండి. పిల్లలకు పౌష్టిక అల్పాహారం ఇవ్వండి. పిల్లలు అల్పాహారం తినుచుండగా ఈ అహారము మన శరీరాలకు పోషకాహారము అని చెప్పి, మన ఆత్మను ఏవి పోషిస్తాయో అడగండి.

వచ్చేవారం:

దేవునితో ఎలా మాట్లాడాలో తెలుసుకొనుటకు తిరిగి వచ్చే వారం రండి.

విత్తువాని ఉపమానము కలరింగ్ పేజీ:






## త్రోవ ప్రక్కన పడ్డా విత్తనాలు




## రాతి నేలలో పడ్డా విత్తనాలు



విత్తనాల ప్యాకెట్:






## ఎదుగుదలకు సహాయం (ఆక్టివిటి)

*దేవుడు మన మందరము ఆత్మీయంగా మరియు శారీరకంగా ఎదగాలని కొరుతున్నాడని ఈ ఆక్టివిటి ద్వారా పిల్లలు నేర్చుకుంటారు.*



**కావలసిన వస్తువులు :**

ఆక్టివిటి పేజీ

**సిద్ధపాటు :**


ప్రతీ ఒక్కరికి సరిపడు ఆక్టివిటి పేజీలు సిద్ధపరచండి.

**తరగతిలో మీరు చేయవలసినది :**

ఒక్కొక్కరికి ఒక ఆక్టివిటి షీటు ఇచ్చి, మొక్కలు ఎదగడానికి సహాయపడే వాటిచుట్టూ చతురస్రాకారంలో మరియు మనుషులకు సహాయపడేవాటి చుట్టూ గుండ్రంగా గీత గీయమని చెప్పండి. వారందరూ ఆక్టివిటిని పూర్తి చేసిన తరువాత, మొక్కలు ఎదగడానికి సహాయపడే వాటి గురించి, మనుషులు ఎదగడానికి సహాయపడే వాటి గురించి చర్చించండి.

మనుష్యులు శారీరకంగాను, ఆత్మీయంగాను ఎదుగుతారు. మనం శారీరకంగా ఎదగడానికి పౌష్టికాహారం , సరియైన వ్యాయామం, సరిపడు నిద్ర చాలా అవసరం. మనము ఆత్మీయంగా ఎదగడానికి, చర్చికి సండేస్కూల్ కి వెళ్ళాలి, ఆయనను ప్రార్థించాలి, మనము ఎదగడానికి ఆయన మనకిచ్చిన వాటన్నిటిని గురించి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి.

**ఎదుగుదలకు సహాయం (ఆక్టివిటి) పేజీ**






# ఆత్మీయ ఎదుగుదలకు సహాయపడే విత్తనాలు

*ఈ క్రాఫ్ట్ లో ఉన్న కొన్ని ఆక్టివిటిలు చేయడం ద్వారా ఆత్మీయంగా ఎదగగలరని పిల్లలు తెలుసుకుంటారు.*

**కావలసిన వస్తువులు :**

విత్తనాల చిత్రాలు
విత్తనాల ప్యాకెట్
క్రేయాన్స్
జిగురు
కత్తెర (టీచర్ కోసం)



**సిద్ధపాటు :**

తరగతికి ముందు కావలసినన్ని విత్తనాలు, విత్తనాల ప్యాకెట్ లు సిద్ధంగా ఉంచండి.

పిల్లలు చేయవలసినది :

పిల్లలతో విత్తనాల ప్యాకెట్ మరియు విత్తనాలకు రంగులు వేయించండి.

**మీరు చేయవలసినది :**

పిల్లలు రంగులు వేయడం ముగించిన తరువాత ఒక్కొక విత్తనాన్ని కత్తిరించండి. విత్తనాల ప్యాకెట్ చిత్రాన్ని కూడా కత్తిరించి దాన్ని మధ్యకు మడచండి. దాని ఇరు ప్రక్కలు అతికించండి. జిగురు ఆరిపోయిన తరువాత కత్తిరించిన విత్తనాలను ఈ ప్యాకెట్ లో వేయాలని పిల్లలకు చెప్పండి.

వారు ఈ విత్తనాల ప్యాకెట్ ను ఇంటికి తీసుకొనివెళ్ళాలని చెప్పండి. వారి తల్లిదండ్రులు లేక పెద్దల సహాయంతో విత్తనాల ప్యాకెట్ వెనుక ఉన్న సూచనలను పాటిస్తే అది వారి ఆత్మీయ ఎదుగుదలకు సహాయపడుతుందని చెప్పండి.

# నక్షత్ర దండం

***ఒకటి నుండి పది అంకెలు లెక్కపెడుతూ ఆడే వినోదకరమైన, ఆనందకరమైన, మెరుపులతోకూడిన ఉత్సాహకరమైన ఆక్టివిటి.***




**కావలసిన వస్తువులు :**

చెక్క స్కేలు  లేక కాగితం
మెతుపులు (చెమ్కీలు)
జిగురు
కార్డుబోర్డుతో చేసిన నక్షత్రం
వెండి ఫాయిల్
స్కెచ్ లు లేక క్రేయాన్స్
డెకరేషన్ కాగితాలు లేక రంగు ఊలు

**సిద్ధపాటు :**

ప్రతీ ఒక్కొరికి  సరిపడు నక్షత్ర దండాలను తరగతికి ముందు తయారుచేయండి. మెరుపులు, స్కెచ్చులు లేక క్రేయాన్స్ ఉపయోగించి దండమును అలంకరించండి. స్కేలు ఎక్కువ ఖరీదు కాదు, వాటిని తరవాతకూడా ఉపయోగించవచ్చు.  కాని కాగితపు గొట్టాలను సులభంగా తయారుచేయవచ్చు. ప్రతీ దండం మీద ఒకొక్కరి పేర్లు వ్రాయండి.  (తరగతికి హాజరనవారిని బట్టి, తరగతి సమయంలోనే పేర్లు వ్రాయండి.)  ఫోయిల్ తో చుట్టిన కార్డబోర్డు నక్షత్రాన్ని, డేకరేషన్ కాగితాలు లేక ఊలును (12 ఇంచుల పొడవు) దండానికి ఒక  వైపున అతికించండి.


**తరగతిలో మీరు చేయవలసినది :**

తరగతి గదిలో కుర్చీలు, బల్లలు ఉంటే వాటని ప్రక్కకు పెట్టండి.  ప్రతీ ఒక్కరికి ఒక దండము ఇచ్చి గది మధ్యలో నిలబడునట్లు చేయండి.  పిల్లలను దూరం దూరంగా నిలువబెట్టండి.  భద్రత నిమిత్తం పెద్దపిల్లలను అందుబాటులో ఉండమనండి.  పిల్లలు వారి వారి దండాలను వారి ముందు నేలపై పెట్టమని చెప్పండి.

పిల్లలు పది వరకు అంకెలు లెక్కబెట్టె ఈ  సులభమైన పాటను పాడమనండి.



**<u>విత్తనాల చిత్రాలు:</u>**



*క్రిస్మస్ (పాఠం 1)*

# 6. మన రక్షకుడుదయించిన వేళ

**పాఠ్య ఉద్దేశ్యము:**
క్రిస్మస్ అంటే కేవలం బహుమతులు, క్రిస్మస్ తాత మాత్రమే కాదని పిల్లలు తెలుసుకుంటారు. యేసు పుట్టిన రాత్రి యోసేపు బేత్లెహేముకు ఎందుకు ప్రయాణించాడో ఈ పాఠం ద్వారా తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**
పశువులతొట్టిలో యేసు (కలరింగ్ పేజి)

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**
సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగును గాక! లూకా 2:14

యేసు ప్రభువు జన్మించినప్పుడు దూతలు అత్యానందభరితులై, లోకమంతా వినునట్లు పాటలు పాడారని పిల్లలకు వివరించండి.

**బైబిలు కథ: (12 నిమి)**
<u>పరిచయం:</u>
చాలా కాలం క్రితం అనగా రెండు వేల సంవత్సరాల క్రితం, కైసరు ఔగుస్తు అనే వాడు అధికారిగా ఉండేవాడు. ఆయన ఎంత మంది ప్రజలను పరిపాలిస్తున్నాడో తెలుసుకోవాలనుకున్నాడు. వారిని లెక్కించు టకు అందరిని వారి వారి స్థలాలకు వెళ్ళమని ఆదేశించాడు. దీనినే ప్రజా సంఖ్య అంటారు. యోసేపు అనే వ్యక్తి, గర్భవతియైన తన భార్యను తీకుకొని బేత్లెహేము గ్రామమునకు ప్రజా సంఖ్యలో వ్రాయబడుటకు వెళ్ళాడు. వారు **చాలా రోజులు దూర ప్రయాణం** చేసి గ్రామానికి వచ్చిన తరువాత వారికి ఒక సమస్య ఎదురైంది. దాని గురించి ఈ రోజు కథలో తెలుసుకుందాం.



**వాక్య భాగము: లూకా 2:1-20**

**చర్చించవలసిన ప్రశ్నలు:**
1. యోసేపు ఏ వంశమునకు చెందిన వాడు? (దావీదు)
2. యోసేపు భార్య అయిన మరియ ఒక బిడ్డకు జన్మనివ్వబోతుంది గనుక ఆ కుటంబములో ఎంత మంది ఉంటారు? (ముగ్గురు)
3. వారు బేత్లెహేము వచ్చినప్పుడు సత్రములో వారికి స్థలము దొరికిందా? (లేదు)
4. యేసు జన్మించినప్పుడు, మరియ ఆయనను ఎక్కడ పరుండ బెట్టింది? (పశుల తొట్టిలో)
5. పశువుల తొట్టి అంటే ఎమిటో తెలుసా? (పశువులు అహారం తినే తొట్టి)
6. యేసు జన్మించినప్పుడు ఎవరు దర్శించారు? (గొర్రెల కాపరులు)
7. గొర్రెల కాపరులు బాలుడైన యేసు ఉన్న చోటు ఎలా కనుగొన్నారు? (దూతలు వారికి చెప్పారు)
8. యేసు జన్మదినాన్న మీరు ఏయే ప్రత్యేకమైన వాటిని చేస్తారు?

**వినోద సమయం: (10 నిమి)**
నక్షత్ర దండం (ఆక్టివిటి)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**
పాన్పు లేని గొర్రెపిల్ల (ఆక్టివిటి)

**ముగింపు ప్రార్ధన / అల్పాహారము: (10 నిమి)**
ఈ రోజు అల్పాహారంగా చాక్లెట్స్ ఇవ్వండి. వారు తినుచుండగా, క్రిస్మస్ రోజున వారు యేసుకు ఎలాంటి బహుమతులు ఇస్తారో చర్చించండి.

**ముగింపు కార్యక్రమము:**
పిల్లలు వెళ్ళడానికి సిద్ధపడుచుండగా అందరికి తెలిసిన క్రిస్మస్ పాటలు పాడించండి.

**వచ్చేవారం:**
వచ్చే వారం విశ్వమంతటిలో తేజోమయమైన తార ఏదో తెలుసుకోడానికి తిరిగి రండి.

## పాన్పు లేని గొర్రెపిల్ల

*ఈ కథ ప్రత్యేకమైన ఉత్సవంలో పాల్గొన్న ఒక నిస్వార్థమైన గొర్రెపిల్ల గురించి.*



**కావలసిన వస్తువులు :**

గొర్రెపిల్ల బొమ్మ (ఆప్షనల్)

**కథ :**

ఓ సాయంకాలపు వేళ, ఆకాశం తేటగా ఉంది. గాలి మెల్లగా వీస్తుంది. అక్కడ కొన్ని పశువులు అటూ ఇటూ తిరుగుతు ఉన్నాయి. కొన్ని మేత మేస్తున్నాయి. ఒక గొర్రెల గుంపు సత్రము దగ్గర కూర్చొని తీరికగా మాట్లాడుకొంటున్నాయి. తండ్రి గొర్రె ఇలా అన్నాడు, ఈ రోజు రాత్రి మనం చాల మంచి భోజనం తిన్నాం - 'పీనట్ బటర్ తో గడ్డి'. ఆహా ఎంత రుచిగా ఉందో! తల్లి గొర్రె ఇలా అన్నది, 'చొక్లెట్ తో కప్పబడిన పువ్వులు' ఇంకా బాగున్నాయి. అవి నేను చాలా తినేసాను. ఈ రాత్రి పూట చల్ల గాలిలో నాకు నిద్రవస్తుంది.

మన గ్రామంలోకి వస్తున్న వారిని చూసావా? వారు చాలా మంది ఉన్నారు, అన్నాడు తండ్రి గొర్రె.

తల్లి గొర్రె ఇలా అంది, నాకు తెలుసు, త్వరలోనే సత్రములోని గదుల్లో ఇక స్థలముండదు. నేనొక చక్కని జంటను ప్రవేశద్వారము నోద్ద చూసాను. ఆ యవ్వన స్త్రీ ఒక బిడ్డకు జన్మ నివ్వబోతున్నట్లు కనిపించింది.
ఈ రాత్రికి తప్ప కుండా వారికి స్థలము దొరకాలని ఆశిస్తున్నాను.

తల్లికి దగ్గరగా పండుకొనియున్న చిన్ని గొర్రెపిల్ల తన కళ్ళు తెరచి ఇలా అన్నది - అమ్మా! మరి వారి బిడ్డకు నా లాంటి మెత్తటి పరుపు దొరుకుతుందా?

నాకు తెలియదు అంటూ తల్లి గొర్రెపిల్ల అ చిన్న గొర్రెపిల్లను గట్టిగా హత్తుకుంది. అది తన తల్లికి ఇంకా దగ్గరకు వెళ్ళి నిద్రపోవడం మొదలు పెట్టింది.

సరే, ఇక మనం శాలలోనికి వెల్దాం, అక్కడ వెచ్చగా, సురక్షితంగా ఉంటుంది అన్నాడు తండ్రి గొర్రె. అందుకు వారు గదిలోనికి వెళ్ళి వారికి బాగా నచ్చిన



## Counting Song

"One, two, stomp your shoes"
Three, four, drop to the floor"
"Five, six, pick up your stick"
"Seven, eight, stand up straight"
"Nine, Ten, wave your star and shout your name!"

వారు పదవ అంకెను చేప్పగానే వారి వారి దండాలను తీసుకొని దానిని ఉత్సాహంగా చుట్టూ ఊపుతూ వారి పేర్లను గట్టిగా చెప్పాలి.

---

## పశువుల తొట్టిలో యేసు (కలరింగ్ పేజి)

*పిల్లలు రంగులు వేయకమునుపు ఖాళీ స్థలాలలో సరిపడు చిత్రాలను పరిమాణము, ఆకారమును బట్టి  అతికిస్తారు.*

**కావలసిన వస్తువులు :**

కలరింగ్ పేజి

అతికించవలసిన చిత్రాలు

క్రేయాన్స్ లేక స్కెచ్చులు

మంచి కత్తెర

జిగురు


**తరగతిలో మీరు చేయవలసినది :**

తరగతికి ముందు ప్రతీ ఒక్కరికి ఒక కలరింగ్ పేజీ అతికించవలసిన చిత్రాల పేజి ఇవ్వండి. చిన్న పిల్లలకోసం ముందుగానే చిత్రాలను కత్తిరించి ఉంచండి. పెద్దపిల్లలకు మంచి కత్తెరను (హాని కలుగనివి) ఇవ్వండి.

**పిల్లలు చేయవలసినది :**


మొదట కత్తెరతో నాలుగు చిత్రాలను కత్తిరించి, వాటిని పశువుల తొట్టిలో యేసు చిత్రానికి సరియైన స్థానాలలో అతికించండి. ఆ తరువాత వాటికి రంగులు వేయాలి.

## కలరింగ్ పేజి





## అతికించవలసిన చిత్రాలు



'ఆయనను చూచుచున్నారు గాని ప్రస్తుతము నున్నట్టు కాదు, ఆయనను చూచుచున్నారు గాని సమీపమునను న్నట్టు కాదు, నక్షత్రము యాకోబులో ఉదయించును.'

**వాక్య భాగము:** మత్తయి 2:1-2, 9-12

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. యేసు కోసం ఎదురుచూస్తూ తూర్పు దేశంనుండి నులు వచ్చారు. ఆయనను కనుగొనడానికి వారు దేనిని వెంబడించారు? (ఒక తారను)
2. వారు యేసును కనుగొని ఏమి చేయాలనుకున్నారు? (ఆయనను ఆరాధించాలనుకున్నారు)
3. వారితో పాటు ఏమి తీసుకు వచ్చారు? (బంగారము, బోళము, సాంబ్రాణి)
4. నక్షత్రము ప్రకాశముగా ఉన్నదా లేక మందముగా ఉన్నదా?
5. ప్రకాశమానమైన వేకువ చుక్క యేసు అని మీకు తెలుసా?

ప్రకటన 22:16
'సంఘముల కోసరము ఈ సంగతులను గూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను పంపియున్నాను. నేను దావీదు వేరు చిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునై యున్నాను.'

**వినోద సమయం: (15 నిమి)**
ప్రకాశమానమైన నక్షత్రం (క్రాఫ్ట్)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**
క్రిస్మస్ కోసం చేసిన వంటకాలు అల్పాహారంగా బాగుంటాయి. ప్రత్యేకంగా నక్షత్రం ఆకారంలో ఉన్నవైతే ఇంకా బాగుంటుంది. దేవుడిచ్చిన ఆహారం కోసం మరియు మనతో జీవించడానికి యేసు ప్రభువును ఈ లోకానికి పంపించినందుకు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి.

**ముగింపు కార్యక్రమము:**
కార్డు బోర్డు లేక చార్టు పేపరుతో ఒక పెద్ద తారను తయారు చేయండి. ఒకరితో



స్థలములో పడుకొన్నారు. వారు చాలి చాలని నిద్రలో ఉన్నప్పుడు హఠాత్తుగా వారి యజమాని అక్కడికి ఒక పురుషుని, స్త్రీని తీసుకొనివచ్చాడు. ఆ పురుషుడు మరియు స్త్రీ తల్లి గొర్రెపిల్ల ముందు చూసిన వారే. ఆ స్త్రీ నిజంగానే ఒక బిడ్డకు జన్మనివ్వబోతుంది. ఏ సమయంలోనైన అమే ప్రసవించేలా ఉంది.

క్షమించండి! ఇంతకుమించి మా దగ్గర స్థలము లేదు. ఇక్కడ మంచిగా శుభ్రంగా ఉన్న స్థలములో మీ భార్య సేదదీర వచ్చు - అన్నాడు యజమాని.

యజమాని చిన్న గొర్రెపిల్లను మిగిలిన గొర్రెలను ఇంకొక మూలకు పంపివేసెను. వారి స్థలములో ఆ మనుష్యుడు, స్త్రీ కూర్చున్నప్పుడు, గొర్రెపిల్ల వారి వైపు చూచి ఆశ్చర్యపడింది. కాని ఆ స్త్రీ వైపు చూచినప్పుడు దానికి చాలా జాలి కలిగింది, ఎందుకంటే అమే చాలా నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించింది. తను పడుకునే స్థలాన్ని ఆమే ఉపయోగించినందుకు ఆనందించింది. అంతే కాదు అది లేచి వారికి దగ్గరగా వెళ్ళి అమే కోసం ఇంకా కొంచెం గడ్డిని తెచ్చింది. ఆ స్త్రీ దాని తలపై చేయి వేసి నవ్వినప్పుడు అది తనకు తాను ఒక పెద్ద గొర్రెపిల్లలా భావించింది. బిడ్డ జన్మించడంతో హఠాత్తుగా పశువులశాలలో గొప్ప వెలుగు ప్రకాశించి, పాటలు వినబడుతున్నాయి. అక్కడ పాటలు పాడుతూ పెద్ద ఉత్సవం జరుగుతుంది. కాని వారు మనుషులు కారు. ఇంతకు ముందు ఎప్పుడూ చూడనటువంటి రెక్కలతో ప్రకాశంగా ఉన్న మనుషుల్లాంటి వారు. ఆ మనుష్యుడు, స్త్రీ చిన్న బిడ్డను పొత్తిగుడ్డలతో చుట్టి ఎత్తుకోవడం చిన్నగొర్రె పిల్ల చూసింది. తరువాత దానికి ఇంకొక ఆలోచన వచ్చింది. ఇప్పుడు పుట్టిన ఈ బిడ్డకు కూడా ఒక పడక అవసరం. అందుకని అది కాళీగా ఉన్న ఒక చిన్న తొట్టి దగ్గరకు వెళ్ళి ఆ మనుష్యునికి అది ఏమి చెప్పాలనుకుంటుందో అర్థమయేంత వరకు అక్కడ నిలిచి ఉంది. అప్పుడు ఆ మనుష్యుడు దానిని తీసుకొని శుభ్రముచేసి అందులో వారి బిడ్డను పడుకోబెట్టాడు.

ఆ పశువుల శాలలో పెద్ద ఉత్సవం జరుగుతుంది గాని అక్కడ అల్లరి లేదు. అది చాలా సుందరంగా అనిపించింది. ఆ గొర్రెల మంద ఆ జంట దగ్గరకు వెళ్ళి ఎంతో ఆశ్చర్యపోయారు. పుట్టిన శిశువు ఎంతో ప్రాముఖ్యమైన వ్యక్తి అని చిన్న గొర్రెపిల్ల అనుకుంది. అది మళ్ళీ ఆ స్త్రీ వైపు చూచినప్పుడు, ఆమె నవ్వింది.

మళ్ళీ అది తనకు తాను ఒక పెద్ద గొర్రెపిల్లలా, సహాయకుడిలా భావించింది. పశువుల శాల బయట గొల్లలు రావడం సంతోషంతో కేకలు వేస్తూ పాటలు పాడడం అది విన్నది. ఆ ఆనందం రాత్రంతా కొనసాగింది. ఆ రాత్రి చిన్న గొర్రెపిల్ల తన పడకను ఇచ్చిన రాత్రి, 'సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగును గాక!' అని విన్నది. ఆ రాత్రి ఎవరు జన్మించారో మీకు తెలుసా? అవును, అది 'యేసు'. చిన్న గొర్రెపిల్ల అవసరతలో ఉన్నప్పుడు సహాయపడింది. అది తన పడకను ఇచ్చినందుకు బాధపడలేదు కాని, సహాయం చేసినందుకు చాలా సంతోషించింది.



*క్రిస్మస్ (పాఠం 2)*

# 7. ప్రకాశమానమైన వేకువ చుక్క

**పాఠ్య ఉద్దేశ్యము:**
ప్రకాశమానమైన వేకువ చుక్కఅనబడే యేసును కనుగొనడానికి జ్ఞానులు ఆకాశంలో తారను ఏ విధంగా వెంబడించారో పిల్లలు నేర్చుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (5 నిమి)**
తారను వెదకుట (ఆక్టివిటి)

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (5 నిమి)**
వారు ఆ నక్షత్రమును చూచి అత్యానందభరితులైరి. మత్తయి 2:10
వారు ఎందుకు ఆనందించెను? (యేసు జన్మించాడని తెలుసుకొని)

**బైబిలు కథ: (12 నిమి)**
<u>పరిచయం:</u>
క్రిస్మస్ సమయంలో చాలా కుటుంబాలు ఒక దగ్గర కూడుకుంటారు. కుటుంబంతో ఉండడానికి కొంత మంది బంధువులు చాలా దూరాలు ప్రయాణం చేస్తారు. మీకెప్పుడనా క్రిస్మస్ సమయంలో మీ ఇంటికి బంధువులు వచ్చిన సందర్భము గుర్తుందా? లేక ఎప్పుడైనా మీరు మీ అమ్మమా తాతలను కలసిన సందర్భముందా? అలాగే యేసు జన్మించిన తరవార కూడా ఆయనను కొందరు దర్శించారు. వారిలో మొదట గొల్లలు దర్శించారు. శిశువు ఎక్కడ ఉన్నాడో దేవదూత వచ్చి వారికి తెలియ జేసింది. కొంత కాలం తరువాత, కొందర తూర్పు దేశము నుండి వచ్చిన ప్రత్యేకమైన వ్యక్తులు యేసు కొరక కనిపెట్టుకొని ఉన్నారు. వారాయనను ఎలా కనుగొన్నారు? వారు ప్రవక్తలు చెప్పిన మాటలను జ్ఞాపకము చేసుకున్నారు:

సంఖ్యాకాండము 24:17

*ప్రార్థన (పాఠం 1)*

# 8 నేను దేవునితో మాట్లాడవచ్చు

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవునితో ప్రార్థన ద్వారా మనము మాట్లాడుట ఆయన కెంతో ప్రియమని పిల్లలు ఈ పాఠంలో తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

పిల్లలు వచ్చునప్పుడు వారిని నేలపై మీ వైపు తిరిగి కూర్చోమనండి. ఒక వేళ వారిలో ఎవరైన వేరొక గదిలో ఉంటే ఒకరితో ఒకరు ఎలా మాట్లాడుకొనేవారో పిల్లలకు తెలిసివుంటె చేతులెత్తి చుపించమనండి.

పిల్లలకు మీ సహాయం అవసరమైతే ఫోన్ ద్వారా, ఉత్తరాల ద్వారా, ఇ-మెయిల్ ద్వారా లేక అరవడం ద్వారా ఒకరితో ఒకరు సంభాషించవచ్చని సలహా ఇవ్వండి. మరి దేవునితో మనము ఏ విధంగా మాట్లాడగలమో వారి అభిప్రాయాలను తెలుపమని చెప్పండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**

మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు. యిర్మియా 29: 13

మనము దేవుని దగ్గరకు వచ్చి ఆయనతో మాట్లాడలని దేవుడు కోరుతున్నాడు. మన హృదయాల్లో మన తలంపుల్లో ఏముందో అది ఆయనతో చెప్పాలని దేవుడు కోరుతున్నాడు. దేవుడు మన ప్రార్థనలను ఆలకించే దేవుడు. మరియు ఆయన మనకు కావలసిన శ్రేష్టమైనది ఇవ్వాలని కోరుతున్నాడు. మనము దేవునితో ఎప్పుడైన ఎక్కడైనా మాట్లాడవచ్చు.

**బైబిలు కథ: (15 నిమి)**

మనము దేవునితో మాట్లాడుట ఆయన కెంతో ఇష్టమని ఈరోజు తెలుసుకుంటాము. దేవునితో మాట్లాడడానికి ఇంకొక పేరు ప్రార్థన. దేవునితో మాట్లాడడం ఎంత గొప్ప



ప్రారంభించి తారను వారికి అందించండి. పిల్లలందరు కళ్ళు మూసుకొని క్రింద కూర్చునప్పుడు తారను పట్టుకున్న పిల్లవాడు గదిలో అతనికి నచ్చిన స్థలంలో నిలబడి ఉండాలి. తరవాత ఆ తారను తలపైకి ఎత్తి పట్టుకొని 'వారు ఆ నక్షత్రమును చూచినప్పుడూ అత్యానందభరితులైరి' అని చెప్పాలి. అప్పుడు కూర్చున్నవారందరు కళ్ళు తెరచి, లేచి, తార ఉన్న చోటికి వెళ్ళి కూర్చోవాలి. త్వరగా ఇంకొకరిని నాయకునిగ ఎంచుకొని ముందు చేసిన విధముగానే చేయండి.

**వచ్చేవారం:**

యేసు గురించి ఇంకా తెలుసుకొనుటకు వచ్చే వారం తిరిగి రండి.

---

## ప్రకాశమానమన తారా (క్రాఫ్ట్)

*ఈ క్రాఫ్ట్ ను పిల్లలు వారి గదిలో లేక క్రిస్మస్ ట్రీ పై తగిలించుకోవచ్చు.*

**కావలసిన వస్తువులు :**

చార్ట్
పర్మనెంట్ మార్కర్లు లేక పెన్నులు
మెరుపులు
జిగురు
రిబ్బన్లు




**సిద్ధపాటు :**

ఒక వారం ముందే, తల్లి దండ్రులను వారి పిల్లల ఫోటులు (చిన్న సైజు) వచ్చే వారం తీసుకురమ్మని అడగండి. ఫోటోల్లోంచి ముఖము మట్టుకు కత్తిరించి, దానిని ఉపయోగించి తరగతిలో ఒక అలంకరణ వస్తువు చేస్తామని వివరించండి. ఒక వేళ ఫొటోలు లేకపోతే పత్రికలలోని చిత్రాలను కూడా ఉపయోగించవచ్చు. తరగతికి ముందు, చార్ట్ ను తీసుకొని, ఒక్కొకరికి ఒకటి లేక అంర కంటే ఎక్కువ తారలు కత్తిరించండి. ఏదైన ఒక చివర పంచ్ తో రంధ్రం చేసి దానికి రిబ్బన్ కట్టి తగిలించండి. ముందుగానే చివర్ల చుట్టూ మెరుపులు అతికించండి.

**మీరు చేయవలసినది :**

ప్రతీ ఒక్కరికి ఒక తార, జిగురు ఇవ్వండి. అందరి ఫొటోలోనుంచి వారి ముఖాలమట్టుకు కత్తిరించి తార మధ్యలో అతికించమని చెప్పండి. తరువాత వారి వారి పేర్లు ఫొటో క్రింద కాని ఏదైన ఒక చివరలో వ్రాయమని చెప్పండి. చిన్న పిల్లలు మెరుపులు పెట్టడానికి, అతికించడానికి పెద్దవారిని సహాయం చేయమని అడగండి.


**మీరు చెప్పవలసినది :**

యేసు నందు విశ్వాసులముగా, మనము ఆయన యందు వెలుగొందేవారముగా ఉండలి. ఈ ప్రకారముగా యేసుని ఎరుగని ప్రజలు మన యొక్క ప్రకాశించే వెలుగు ద్వారా ఆయనను తెలుసుకుంటారు. బైబిలు ఇలా అంటుంది, మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనీయుడి. మత్తయి 5:16



**తారను వెదకుట**

ఒకే రకం తారల మధ్య గీత గీయండి



పెద్ద మ్రొక్కుబడి చేసింది. సర్వశక్తిమంతుడవైన యెహోవా! దేవా! నేను ఎంత దుఃఖములో ఉన్నానో చూడు. నన్ను జ్ఞాపకము ఉంచుకో. నన్ను మరిచిపోవద్దు. నాకొక కుమారుని కలుగజేసిన యెడల వానిని తిరిగి నీ సేవకై జీవితాంతము విడిచిపెడతాను. పైగా ఆతడు మద్యపానాది వ్యసనాలకు లోనుకాడు. అతడు నాజీరౌతాడు. మరియు అతని తలవెంట్రుకలు ఎవరూ కత్తిపట్టి తీయరు అని కోరుకున్నది.

ఆ విధంగా హన్నా ప్రార్థనలో ఉన్నంత సేపూ ఏలీ ఆమె నోటిని గమనిస్తున్నాడు. హన్నా తన అంతరంగములోనే ప్రార్థిస్తూ ఉంది. ఆమె పెదవులు కదిలాయి గాని ఆమె గొంతు విప్పలేదు. అందుచేత హన్నా మద్యం సేవించి ఉంటుందని ఏలీ భావించాడు. 'మద్యం త్రాగడం మానివేయి, నీ ద్రాక్షారసాన్ని పారబోయి' అని హన్నాత ఏలీ చెప్పాడు. లేదయ్యా, నేను ద్రాక్షారసాన్ని గాని మరి ఏది కూడా సేవించలేదు. నేను నా సమస్యలన్ని యెహోవాతో చెప్పుకుంటున్నాను. నేనొక చెడ్డ స్త్రీనని తలంచ వద్దు. ఇంత ఎక్కువ సేపు నేను ప్రార్థన చేస్తూ ఉన్నానంటే నాకు ఎన్నో బాధలు, అంతు లేని దుఃఖం ఉన్నాయి, అని హన్నా సమాధానమిచ్చింది.

అంతట ఏలీ, నీవు సమాధానముతో వెళ్ళు ఇశ్రాయేలు దేవుడు నీ కోరికలను నెరవేర్చును గాక! అని హన్నాను పంపివేసెను. మరు సంవత్సర సమయానికి హన్నా గర్భవతియై, ఒక కుమారుని కని తన కుమారునికి సమూయేలు అని పేరు పెట్టింది. హన్నా ఇలా అంది - వీని పేరు సమూయేలు, ఎందుకంటె వీని కొరకు నేను యెహోవాను ప్రార్థించాను, ఆయన నా ప్రార్థన ఆలకించాడు.

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. హన్నా ఎందుకు దుఃఖపడింది? (ఆమెకు సంతానం లేనందున)
2. హన్నా దేవుని సహాయం ఎలా అడిగింది? (ఆమె ప్రార్థించింది)
3. హన్నా ఏమని ప్రార్థించింది? (కుమారుడు కావాలని ప్రార్థించింది)
4. దేవునికి ప్రార్థించినందుకు హన్నా సంతోషించిందా? (అవును, ఎందుకంటె దేవుడు ఆమెకు కుమారుని అనుగ్రహించాడు)
5. దేవుడు మీ ప్రార్థనకు సమాధానమిచ్చిన ఒక సందర్భాన్ని పంచుకోండి.



విషయం కదా! మరి దేవునితో మనం ఎలా మాట్లాడాలి లేక ఎలా ప్రార్థించాలి. యిర్మియా 21:13లో దేవుడు మనము హృదయపూర్వకముగా ప్రార్థించాలని ఆయనతో నిజంగా మాట్లాడాలని కోరుతున్నాడని చెప్తుంది.

జాగ్రత్తగా వినండి, ఈ రోజు నేను మీతో చాలా ఆశక్తికరమైన విషయం మీతో పంచుకోబోతున్నాను. మనము దేవునితో మాట్లాడవచ్చని మీకు తెలుసా? దేవునితో మాట్లాడడమంటే ప్రార్థన చేయడం. దేవుడు మనలను ఆశీర్వదించి మనకు సంతోషకరమైన భవిష్యత్తు ఇవ్వాలని కోరుతున్నాడు.

**వాక్య భాగము:** యిర్మియా 29:11-13

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. దేవునితో మాట్లాడడానికి మరియొక పేరు ఏమిటి? (ప్రార్థన)
2. మనం దేవునికి ఎలా ప్రార్థించాలి? (హృదయపూర్వకముగా)
3. ప్రార్థన ద్వారా మనము దేవునితో మాట్లాడినప్పుడు ఆయన వింటాడా? (అవును)
4. మనకు ఎలాంటి భవిష్యత్తు ఇవ్వాలని దేవుడు కోరుతున్నాడు? (దేవుడు మనము సంతోషకరమైన భవిష్యత్తు కలిగి వద్ధి చెందాలని కోరుతున్నాడు.)
5. ప్రార్థన చేయడం దేవునికిష్టమా? (అవును, ఆయనతో మనము మాట్లాడడం దేవునికెంతో ఇష్టం)

**వినోద సమయం: (10 నిమి)**

ప్రెయర్ మేట్ (క్రాఫ్ట్)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

దేవుని ప్రేమా కనికరముల కొరకు ఆయన మనకనుగ్రహించిన మంచి ఈవులన్నిటిని బట్టి దేవునికి స్తుతులు చెల్లిస్తూ ప్రార్థన ప్రారంభించండి. మనము ప్రతి రోజు ప్రార్థంచి, పాటలు పాడి దేవుని ఆరాధించడానికి సమయమివ్వాలని చెప్పండి.

**ముగింపు కార్యక్రమము:**

పిల్లలు వెల్లడానికి సద్ధపడుతుండగా, మనము ప్రార్థన చేసే వివిధ మార్గాలను

వారితో చర్చించండి. మనము నిలువబడినప్పుడు, నడుస్తున్నప్పుడు, మోకరించి లేక పాటలు పాడుతూకూడా ప్రార్థించవచ్చు. మౌనము మనముగా పడక మీద పడుకున్నప్పుడు కూడా ప్రార్థించవచ్చు. చేతులు జోడించి లేక చేతులు చాపి ప్రార్థన చేయవచ్చు. మనము ఉదయం, భోజనం చేసేముందు, రాత్రిసమయంలో కూడా ప్రార్థన చేయవచ్చు.

**వచ్చేవారం:**

మీరు ఎలుగెత్తి ప్రార్థించినప్పుడు దేవుడు మీ ప్రార్థనను ఇంకా బాగా వింటాడా? దీని గురించి తెలుసుకొనుటకు వచ్చే వారం తిరిగి రండి.

---

## ప్రెయర్ మేట్ (క్రాఫ్ట్)

*పిల్లలు వారి జీవితాంతము గుర్తుంచుకొనే ఒక అద్భుతమైన క్రాఫ్ట్.*

**కావలసిన వస్తువులు :**

చిన్న కార్పెట్ లేక ఒకే రంగులో ఉన్న డోర్ మేట్
పర్మనెంట్ మార్కర్లు లేక పెయింట్



**మీరు చేయవలసినది :**

ఒక చిన్న కార్పెట్ లేక ఒకే రంగులో ఉన్న డోర్ మే ంట్ మార్కర్ తో లేక పెయింట్ తో 'మై ప్రేయర్ మేట్' అని వ్రాయండి. తరువాత వరికి నచ్చిన విధంగా పర్మనెంట్ మార్కర్ తో లేక పెయింట్ తో గాని పువ్వులు లేక హస్త ముద్రలు మొదలగునవి వేసి అలంకరించమనండి.

పిల్లలు వారి మంచము దగ్గర దానిని పెట్టుకొనునప్పుడు దానిపై మోకరించి ప్రార్థించాలని జ్ఞాపకము చేసుకుంటారు.



*ప్రార్థన (పాఠం 2)*

# 9 దేవుడు నా ప్రార్థనలు వింటాడు

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవుడు నిజంగా మన ప్రార్థనలు వింటాడని, మనము సరిఅయిన పదాలతో చెప్పకపోయినా ఆయన వింటాడని పిల్లలు ఈ పాఠంలో తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

ప్రార్థించే చేతులు (కలరింగ్ పేజీ)

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**

నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును. యోహాను 14:14

దేవుని చిత్తప్రకారము మనము ప్రార్థన చేసినప్పుడు ఆయన మన ప్రార్థనలు విని వాటికి సమాధానాలు ఇస్తాడని ఈ వాక్యం ద్వారా పిల్లలకు ఒక నిశ్చయత కలుగుతుంది.

**బైబిలు కథ: (15 నిమి)**


పరిచయం:

చాలా కాలం క్రితం అంటె యేసు ప్రభువు పుట్టక మునుపే జరిగిన కథ ఇది. ఇది హన్నా అనే స్త్రీ గురించిన కథ. ఈమె ఎల్కానా ఇద్దరి భార్యలలో ఒకతి. హన్నాకు వయస్సు మీరిపోతున్నా ఆమెకు పిల్లలు లేనందున చాలా బాధపడతోంది. మరొక భార్య అయిన పెనిన్నాకు కుమార్తెలు కుమారులు ఉన్నారు. హన్నా దేవుని ఆరాధించడానికి దేవాలయానికి వెళ్ళిన ప్రతీ సారి పెన్నిన్నా పిల్లలు లేనందున ఆమేను ఎగతాలిచేసేది. ఈ విషయము గురించి హన్నా ఏడ్చింది కూడా. తరువాత ఒక రోజు ఆమే ప్రార్థన చేయాలని నిర్ణయించుకుంది.

**వాక్య భాగము:** 1 సమూయేలు 1:10-17, 20

హన్నా మిక్కిలి విచారముతో ఉంది. ఆమె చాలా దుఃఖించి దేవుని ప్రార్థిస్తూ ఒక

ప్రార్థించే చేతులు (కలరింగ్ పేజీ)






**వినోద సమయం: (10 నిమి)**

మీరు విన్నదాన్ని కనుక్కోండి (ఆక్టివిటి)

**ముగింపు ప్రార్ధన / అల్పాహారము: (10 నిమి)**

ఈ రోజు అల్పాహారానికై కరకరలాడే తినుబండారాన్ని ఇవ్వండి. దేవుడు మన ప్రార్థనలు ఆలకిస్తున్నందుకు స్తుతులు చెల్లిస్తూ ప్రార్ధన ప్రారంభించండి. వారు తినుచుండగా ఇంకా ఏయే ఆహారపదార్ధాలు తినేటప్పుడు చప్పుడు చేస్తాయో చెప్పమనండి. (ఆపిల్ పండు, ఆలూ చిప్స్, పచ్చి క్యారెట్...) ఏ ఆహారపదార్ధాలు తక్కువ చప్పుడు చేస్తాయో చెప్పమనండి. (జెల్లీ, స్వీట్లు.....). చిన్న పిల్లల మాటలు పెద్దవాళ్ళకు నత్తిగా అనిపిస్తాయి. వారి మాటలు ఈ తినుబండారాలు చేసే చప్పుడు లాగే అనిపించవచ్చు. కాని దేవునికి చిన్న పిల్లల మాటలు, ప్రత్యేకంగా ప్రార్ధనలో వారు పలికే మాటలు ఎంతో ముఖ్యం. దేవుడు పెద్దవాళ్ళ ప్రార్ధన ఎలాగైతే విని జవాబిస్తాడో అదే విధంగా చిన్నపిల్లలకు కూడా చేస్తాడు.

**ముగింపు కార్యక్రమము:**

టెలిఫోన్ (ఆట)

పిల్లలను గుండ్రంగా లేక బల్ల చుట్టు కూర్చొనే ఏర్పాటు చేయండి. ఒకరితో మొదలు పెట్టి వారి చవిలో క్రింది వాక్యాలలో ఒకదానిని ఎవరికి వినిపించకుండా చెప్పండి. అదే వాక్యాన్ని వారి ఎడమ వపు ఉన్న పిల్లవానికి చెప్పమనండి. ఈ విధంగా చివర కూర్చున్న పిల్లవాని వరకు అందరికి అదే వాక్యాన్ని చెవిలో చెప్పాలి. చివరిగా ఉన్న వాడు విన్న వాక్యాని గట్టిగా చెప్పాలి. అప్పుడు అసలు వాక్యానికి చివరిగా చెప్పిన వాక్యానికి ఉన్న బేదాలు చూడండి.

**వాక్యాలుః**

1. దేవుడు మన ప్రార్ధనలను ఎప్పుడూ వింటాడు.
2. మనం ప్రార్థించినప్పుడు దేవుడెంతో ఆనందిస్తాడు.
3. మనం యేసు నామంలో ఏది అడిగినను అది ఆయన మనకు ఇస్తాడు.
4. మనం ఎప్పుడ నా ప్రార్ధన చేయవచ్చు - ఉదయం, మధ్యాహ్నం లేక రాత్రి.

ఈ ఆటను మన ప్రార్ధనతో పోల్చండి. మనము ఏమి చేస్తామో దానిని దేవుడు సరాసరి వింటాడు, మనం చెప్పాలనుకున్నది సరిగా చెప్పలేకపోయినా ఆయన

వింటాడు.


**వచ్చేవారం:**
ప్రార్థన గురించి ఇంకా తెలుసుకొనుటకు వచ్చే వారం తిరిగి రండి.

---

## మీరు విన్నదాన్ని కనుక్కోండి (ఆక్టివిటి)

*పిల్లలు వివిధ స్వరాలు విని అవి వేటి స్వరాలో కనుగొంటారు. అలాగే మనం ప్రార్థించినప్పుడు ఎవరు ప్రార్థిస్తున్నారో యేసు ఎరుగునని ఈ ఆక్టివిటి ద్వారా తెలుసుకుంటారు.*

**కావలసిన వస్తువులు :**



ఈల (విజిల్)
మౌత్ ఆర్గన్
స్టేప్లర్
గంట (బెల్)
గిలగిచ్చకాయ (బేబి రెటిల్)
బాగా గుర్తు పట్టగలిగే శబ్దాలు చేసే వస్తువులు

**సిద్ధపాటు :**
తరగతికి ముందు మనకు బాగా బాగా గుర్తు పట్టగలిగే శబ్దాలు చేసే కొన్ని వస్తువులు (పై వ్రాసిన వస్తువులు మొదలగునవి) ఉంచండి. వాటన్నిటిని ఒక సంచిలో ఉంచండి.

**మీరు చేయవలసినది :**
అందరూ కూర్చున్న తరువాత ముందుకు వెళ్ళి అందరూ వారి కళ్ళు మూసుకున్నప్పుడు సంచిలో నుంచి ఒక వస్తువును తీసి దాని శబ్దము వినిపించండి. (మీరు వెనుక తట్టు తిరిగి పిల్లలకు కనిపించకుండా జాగ్రత్తగా వస్తువును సంచిలోనుండి తీసి శబ్దము వినిపించాలి.) శబ్దము వినిపించిన తరువాత ఆ వస్తువును సంచిలో పెట్టండి. అందరిని కళ్ళు తెరవమని చెప్పండి. తరువాత వినిపించిన శబ్దమును బట్టి అది ఏ వస్తువో చెప్పమనండి. మరొక వస్తువు శబ్దము వినిపించేముందు



వారు సరిఅయిన జవాబు చెప్పారో లేదో చూడండి.

**మీరు చెప్పవలసినది :**
కొన్ని సమయాల్లో శబ్దమును బట్టి అది ఏ వస్తువో మనం చెప్పగలం. కొన్ని సార్లు శబ్దం మట్టుకు వింటే చాలదు. ఆ వస్తువు ఏంటో చూడవలసిన అవసరం ఉంది. కాని మనం ప్రార్థన చేసినప్పుడు, మన స్వరం ఎలా ఉంటుందో అని చింతించ అవసరంలేదు. ఆయనకు మనమెవరమో తెలుసు. ఎందుకంటె యేసే మన ప్రార్థనలన్నిటిని తండ్రియొద్దకు తీసుకువెళ్తాడు. మనం ప్రార్థన చేసినప్పుడు దేవుడు మన ప్రార్థన విని తప్పకుండా జవాబిస్తాడని నమ్మాలి. బైబిల్ ఇలా చెప్తుంది- ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేమనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనము ఎరిగిన యెడల మనము ఆయనను వేడుకొనినవి మనకు కలిగినవని ఎరుగుదుము. 1 యోహాను 5:14-15

**దేవుని ఆరాధించు ఆక్టివిటి షీటు**





# 10. మనము దేవుని ఆరాధించుట

**పాఠ్య ఉద్దేశ్యము:**

ఈ రోజు పాఠం ద్వారా పిల్లలు దేవుని స్తుతించడం, ఆరాధించడం అంటె ఏమిటో తెలుసుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

పిల్లలు వచ్చునప్పుడు మొదలగు సూచనలు పాటించి వారి స్వంత ఈత కొమ్మలను తయారు చేస్తారు. ఒక పచ్చరంగు చార్ట్ పేపరు తీసుకొని మూడు సార్లు దానిపై మీ చెతి ఆకారాన్ని గీయండి. మంచి కత్తెర తీసుకొని జాగ్రత్తగా వాటిని కత్తిరించండి. అప్పుడు మీ టీచరు ఆ మూడింటిని అతికించి ఈత కొమ్మలుగా తయారుచేస్తుంది. తరవాత పిల్లలు వారి వారి పేర్లు కొమ్మ వెనుక వైపు వ్రాయాలి.

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం: (7 నిమి)**

కాగా నా జీవిత కాలమంతయు నేనీలాగున నిన్ను స్తుతించెదను నీ నామమును బట్టి నా చేతులెత్తెదను. కీర్తనలు 63:6

మన జీవిత కాలమంతా దేవుడు ఆయన మంచితనాన్ని చూపుతున్నందుకు ఆయనకు స్తుతులు చెల్లించాలి.

మనము దేవుని అనేక విధాలుగా స్తుతించవచ్చు. మీకు బాగా నచ్చిన కొన్నిటిని (ఆరాధించే విధానాలు) పిల్లలతో పంచుకొండి.

**బైబిలు కథ: (15 నిమి)**

ఈ రోజు కథలో ఎంతో మంది ప్రజలు వచ్చి యేసుని స్తుతించినట్లు ఆయనను ఆరాధించినట్లు చూస్తాం. ఈ రోజు కూడా మనం దేవుని స్తుతించవచ్చు. ఆయన మనకెంత ప్రత్యేకమో తెలియజేయవచ్చు.

**వాక్య భాగము:** మార్కు 11:1-10

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. యేసు ఆయన శిష్యులలో ఇద్దరిని గ్రామంలోనికి వెళ్ళి ఏ రకమైన జంతువును కనుగొంటారని చెప్పారు. (చిన్న గాడిదపిల్లను)
2. శిష్యులు ఆ గాడిద పిల్లను ఏం చేసారు? (దానిపై బట్టలు వేసి యేసు నొద్దకు తీసుకువచ్చారు)
3. ఆ గాడిద పిల్ల మీద అంతకు ముందు ఎవరైనా కూర్చున్నారా? (లేదు)
4. యేసు గాడిద పిల్లను ఎక్కి యెరుషలేములోనికి ప్రవేశించినప్పుడు ప్రజలు త్రోవలో ఆయన ముందు ఏవి పరిచారు? (వారి బట్టలను దారి పొడవునా పరిచారు, కొందరు వారి పొలములలో నరికిన కొమ్మలను పరిచారు.)
5. ప్రజలు యేసుని వెంబడించుచూ ఏమని కేకలు వేసారు? (హోసన్నా! ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాకా, వచ్చుచున్న మన తండ్రియైన దావీదు రాజ్యము స్తుతించబడును గాక! సర్వోన్నతమైన స్థలములలో హోసన్నా! అని కేకలు వేసారు. )
6. ప్రజలు యేసుని చూచి సంతోషించారా? మీరెలా చెప్పగలరు? (అవును, వారాయనను స్తుతిస్తూ కేకలు వేసారు, ఆరాధనకు చిహ్నంగా వారు తమ బట్టలను దారి పొడుగునా పరిచారు.)

**వినోద సమయం: (10 నిమి)**

దేవుని ఆరాధించు (ఆక్టివిటి)

ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)

ఈరోజు పాఠానికి సంబంధించిన ఒక పాటను పాడుచుండగా తరగతి ప్రారంభంలో వారు చేసిన ఈత కొమ్మలను ఊపుతూ పాడమనండి.

**ముగింపు ప్రార్థన / అల్పాహారము: (10 నిమి)**

మంచి ఈవులన్ని దేవుని దగ్గర నుండి వస్తాయి. దేవుని ప్రేమా కనికరములకొరకు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించడం ఎంత ప్రాముఖ్యమో వివరించండి. ఏదైనా చిన్న అల్పాహారాన్ని ఈ రోజు వారికి ఇవ్వండి.

**ముగింపు కార్యక్రమము:**



పిల్లలను వెళ్ళడానికి సిద్ధపడుచుండగా ప్రజలు యేసును ఆరాధిస్తూ, స్తుతిస్తూ కేకలు వేసారని ఆయన పట్టణములోనికి ప్రవేశించుచుండగా వారు తమ బట్టలను దారి పొడుగునా పరిచారని వివరించండి. ఈ రోజున మనము యేసుని ఏ విధంగా ఆరాధించగలమో పిల్లలను కొన్ని ఉదహరణలను అడగండి. మనము దేవుని ఎందుకు ఆరాధించాలి అనే విషయాలపై పిల్లల అభిప్రాయాలను అడగండి.

---

## దేవుని ఆరాధించు

***పిల్లలు లెక్కిస్తూ రంగులు వేసి ఆరాధన గురించి ఈ ఆక్టివిటిలో తెలుసుకుంటారు.***

**కావలసిన వస్తువులు :**



ఆక్టివిటి షీటు

రంగు పెన్సిల్లు

**సిద్ధపాటు :**

తరగతికి ముందు అందరికి సరిపడు ఆక్టివిటి పేజీలు సిద్ధంగా ఉంచండి.

**తరగతిలో మీరు చేయవలసినది :**

దేవుని ఆరాధించడం అంటే ఎమిటో పిల్లలకు వివరించి ఆక్టివిటి పేజీలు వారికి అందించండి. పిల్లలను పేజీలో ఉన్న దూతలను లెక్కించమని చెప్పండి. సంగీత వాయిద్యాన్ని వాయిస్తున్న దూతల వస్త్రానికి నీలి రంగు వేయమని, పాడుతున్న దూతల వస్త్రానికి పసుపు రంగు వేయమని చెప్పండి. రంగులు వేయడం పూర్తి చేసిన తరువాత వాటి గురించి కొంత సమయం చర్చించి, వచ్చే వారం వాటిలోనించి ఏదో ఒక విధానాన్ని ఉపయోగించి ఆరాధించడానికి నిర్ణయించండి.

**మీరు చెప్పవలసినది:**

ఒక ఇంట్లొ చాలా మంది ప్రజలు యేసు చుట్టూ చేరి కూర్చున్న సందర్భం బైబిలులోని కథలో ఉంది . చాలా మంది ప్రజలు ఉండుట వలన కొంతమంది బయట నిలబడవలసి వచ్చింది. ఆ సమయంలో, కొందరు వ్యక్తులు పక్షవాయువు గల ఒక స్నేహితుని యేసునొద్దకు స్వస్థత కొరకు తీసుకొని రావాలనుకున్నారు. కాని అక్కడ ఎంతో మంది ఉన్నందువలన వారు యేసును చేరలేకపోయారు. అందుకు ఆయన ఉన్న చొటికి పైగా ఇంటి కప్పు విప్పి, సందు చేసి పక్షవాయువు గలవానిని చాపతోనే దించారు. ఆ తరువాత ఏమైందో తెలుసా? యేసు అతనిని స్వస్థపరిచినప్పుడు అతడు లేచి నడువసాగాడు .

మనము అనారోగ్యముగా ఉన్నా లేక గాయపడినా దేవుడు మనతో ఉన్నాడని గ్రహించాలి. ఈ పక్షవాయువుగల వానిని స్వస్థపరచినట్లే మనము అనారోగ్యముతో ఉన్నప్పుడు లేక కృంగిపోయినపుడు దేవుడు మనలను స్వస్థపరుస్తాడు.

---

## నా స్వస్థతకు సహాయపడేవి

*ఇది చిన్న పిల్లలకు సంబంధించిన ఆక్టివిటి, దీనిలో పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే వస్తువులను గుర్తిస్తారు.*

**కావలసిన వస్తువులు:**

ప్రతి ఒక్కరికి కావలసినన్ని ఆక్టివిటి షీట్లు



**సిద్ధపాటు:**

తరగతి ముందు, ప్రతి ఒక్కరికి కావలసినన్ని ఆక్టివిటి షీట్లు .

**తరగతిలో మీరు చేయవలసినది:**

అందరికి కాపీలు ఇచ్చిన తరువాత, పైన ఇవ్వబడిన సూచనలను చదివి వినిపించండి. వాటిలో కొన్ని గుర్తించడానికి సులభంగా ఉంటాయని మరికొన్ని కొంచెం ఆలోచించవలసి ఉంటుందని తెలియజేయండి. ప్రార్థించే చేతులు కూడా మనము బాగుపడటానికి ఏవిధంగా సహాయపడతాయో చర్చించండి. యేసు, మనము అనారోగ్యంగా ఉన్నప్పుడు స్వస్థపరచడమే కాకుండా, మన పాపముల నుండి కూడా మనలను స్వస్థపరుస్తాడని బైబిలు బోధిస్తుంది





# 11. యేసే మనలను స్వస్థపరచువాడు

**పాఠ్య ఉద్దేశ్యము :**

మనము అనారోగ్యంగా ఉన్నప్పుడు దేవుడు మనలను ఓదార్చి, స్వస్థపరుస్తాడని పిల్లలు, ఈ పాఠము ద్వారా గ్రహిస్తారు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

'GET WELL' కార్డులు

తరగతి ఆరంభానికి ముందు, బల్లపై క్రెయాన్స్ లేక రంగు మార్కర్‌లు, గ్రీటింగ్ కార్డు చేయడానికి సగానికి మడిచిన చార్ట్ పేపర్, స్టిక్కర్లు ఉంచండి. ఒక బోర్డుపై పెద్ద అక్షరాలతో "GET WELL SOON" అని వ్రాయండి . పిల్లలు వచ్చినప్పుడు, చిత్రాలు గీసి, స్టిక్కర్లు లేక ఏవైనా ఉపయోగించి అలంకరణ చేసి వారి స్వంత గ్రీటంగ్ కార్డు తయారు చేయుటకు సమయమివ్వండి. పిల్లలు కార్డులు చేయడం పూర్తిచేసిన తరువాత వాటిని వారు ఇంటికి తీసికొని వెళ్లవచ్చని చెప్పండి. ఎవరైనా అనారోగ్యముగా ఉన్నారని తెలిసినప్పుడు ఈ గ్రీటింగ్ కార్డును వారికి ఇవ్వవచ్చని చెప్పండి. కార్డులు చేయడం పూర్తైన తరువాత, ఒకరికి మంచి కార్డు ఇవ్వడం మాత్రమే కాకుండా ఇంకా ఏయే విధానాలలో వారిని ఓదార్చగలమో అడగండి.

ఉదా: వారు పూలు తీసుకొని రావచ్చు, లేక చక్కని చిత్రలేఖనం చేసి ఇవ్వవచ్చు, ఇంట్లో సహాయం చేయవచ్చు, ఒక తలగడ (పిల్లో) ఇవ్వవచ్చు....)

**ప్రారంభ ప్రార్ధన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం (7 నిమి)**

కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక. 2 కొరింథి 1:3

**బైబిలు కథ (15 నిమి)**

<u>పరిచయము:</u>

ఈ రోజు కొందరు స్నేహితులు, వారిలో ఒకడైన తమ స్నేహితుని గురించి విచారించి,

అతనిపట్ల వారు చూపించిన శ్రద్ధను గురించి మనము తెలుసుకుంటాము. ఈ స్నేహితుడు కుంటివాడు మరియు నడువలేడు.

**వాక్యభాగము:** మార్కు 2:1-12

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. యేసు ఉన్న చోటికి పక్షవాయువు గల వ్యక్తిని ఎందుకు తీసుకురాలేకపాయారు? (జనము ఎక్కువగా ఉన్నందువలన)
2. వారు ఈ సమస్యను ఎలా పరిష్కరించగలిగారు?
(గది పై కప్పు తెరిచి, దాని గుండా చాపతో సహా క్రిందికి దించారు.)
3. యేసు ఆ పక్షవాయువు గల వానిని స్వస్థపరిచాడా? (అవును, స్వస్థపరిచాడు)
4. ఈ అద్భుతం చూసిన వారిలో మీరూ ఒకరైతే ఏవిధంగా స్పందించేవారు?
5. మీరెప్పుడైనా అనారోగ్యంతో ఉన్నప్పుడు, మిమ్ములను బాగుచేయమని దేవునికి ప్రార్థించారా?
6. ఒకవేళ మీరే పక్షవాయువు గల వారైతే, దేవుడు మిమ్ములను స్వస్థపరిస్తే, మీరేం చేసేవారు?

**వినోద సమయం: (10 నిమి)**

తువాలు పందెము (ఆట)

**ముగింపు ప్రార్థన / అల్పాహారము:**

ఈ రోజు అల్పాహారంగా ఏదైనా పౌష్టికాహారం ఇవ్వండి (అరటి పండ్లు, ద్రాక్ష పళ్లు, కమలాలు, ఆపిల్ పళ్లు మొదలగునవి). మనము అనారోగ్యముగా ఉన్నప్పుడు మన యెడల దేవుడు చూపించే శ్రద్ధను బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ ప్రార్థన ప్రారంభించండి. పిల్లలు అల్పాహారాన్ని తినుచుండగా, ఈ విధంగా చెప్పండి: మనము అనారోగ్యంగా ఉన్నప్పుడు దేవుడు మనతో ఉంటాడు, కాని మన శరీరాల గురించి మనము కూడా శ్రద్ధకలిగియుండాలని ఆయన ఆశిస్తున్నాడు. అందుకే ఈ రోజు మనము ఫలాలను అల్పాహారంగా తింటున్నాము. ఎందుకంటే పండ్లు ఆరోగ్యకరమైన ఆహారం.

**ముగింపు కార్యక్రమము:**

నా స్వస్థతకు సహాయపడేవి (ఆక్టివిటి)



**వచ్చేవారం:**

మన ఆశ్చర్యకరమైన దేవుని గురించి ఇంకా తెలిసికొనుటకు వచ్చేవారం తిరిగి రండి .

---

## తువాలు పందెము

*ఈ ఆటను ఆడటానికి జట్టులో ఉన్న సభ్యులు కొద్ది నైపుణ్యాన్ని మరియు ఒక తువాలు ఉపయోగిస్తారు.*

**కావలసిన వస్తువులు:**



తువాలు (ప్రతి టీంకు ఒక్కటి)
జంతువు బొమ్మలు (ప్రతి టీంకు ఒక్కటి)
నలుగురు లేక ఎక్కువ పిల్లలు

**మీరు చేయవలసినది:**

మొదటిగా, తరగతులోని పిల్లలను 2 లేక 3 టీములుగా విభజించాలి. ఒక్కొక్క టీములోని పిల్లలు తువాలు చివర్లు పట్టుకొని చాపాలి. ఇప్పుడు వారందరు గదిలో ఒక చివరి నుండి మొదలుపెట్టి గదిలోని ఇంకొక చివరికి చేరాలి. అక్కడ మీరు ఒక జంతువు బొమ్మను తువాలుపై పెట్టండి. (బొమ్మలు కూర్చునే విధంగా లేక నిలబడడానికి వీలుగా ఉండేవి తీసుకోవాలి) ఇప్పుడు మళ్లీ వారు ఎక్కడ మొదలు పెట్టారో అక్కడికి బొమ్మను క్రింద పడవేయకుండా తిరిగి తీసుకువెళ్ళాలి.

ఈ ఆట మార్కు2 ః1 లో ఉన్న ప్రకారంగా పక్షవాయువు గల వానిని పైకప్పు నుండి క్రిందికి దించిన కధకు సాదృశ్యంగా ఉంటుంది.
టీంలలో ఉన్నవారంతా వరుసగా నిలబడిన తరువాత, వారు గదిలోని ఇంకొక చివరకు పరగెత్తినపుడు అక్కడ వారు అనారోగ్యంతో ఉన్న ఒక బొమ్మను కనుగొంటారని వివరించండి. తరువాత, వారు బొమ్మను తువాలు మీద నుండి క్రిందికి పడిపోకుండా, ఇంకొక చివరకు తీసుకు వెళ్తారు. ఒకవేళ బొమ్మ క్రింద పడిపోతే, వారు ఆగి, 10 అంకెలు లెక్క పెట్టాలి. ఈ లోపు టీచర్ తిరిగి బొమ్మను తువాలుపై పెట్టాలి. అప్పుడు వారు ఆటను తిరిగి కొనసాగించవచ్చు. మొదట ముగించిన టీము వారు ఇతర టీముల వారు ముగించేంత వరకు వారిని ప్రోత్సాహించమని, చెప్పండి.

**వాక్య భాగం:** మత్తయి 3 ః1- 6

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. బాప్తీస్మమిచ్చు యోహాను ఏమి తినేవాడు? (మిడతలు, తేనె)
2. బాప్తీస్మమిచ్చు యోహాను ఏమి చేయడానికి వచ్చాడు? (యేసు ప్రభవు వచ్చుచున్నాడని ప్రజలకు తెలియజేయడానికి.)
3. యోహానును చూడడానికి చాలా మంది ప్రజలు వెళ్లేవారా? (అవును)
4. ఒక వేళ నీవే ఆ కాలంలో బ్రతికి ఉన్నట్లయితే, బాప్తీస్మమిచ్చు యోహానును చూడడానికి ఎంత దూరము నడిచేవాడివి?
5. బాప్తీస్మమిచ్చు యోహానును చూచినప్పుడు ప్రజలు ఏమి చేసారు? (వారి పాపాలను ఒప్పుకున్నారు.)
6. బాప్తీస్మమిచ్చు యోహాను దేవునికి ఎందుకు ప్రత్యేకమైనవాడు?

**వినోద సమయయు:**

యోర్ధాను నదికి వెళ్దాం

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

మిడతలు తిందాం!

**ముగింపు ప్రార్థన/అల్పాహారం:**

అల్పాహారంగా వారు చేసిన మిడత బిస్కెట్లు తినవచ్చు. ఒక వేళ మీరు ఈ అల్పాహారాన్ని తయారుచేయనట్లైతే, ఎండిన ద్రాక్షపళ్లు (కిస్ మిస్), ఆపిల్ జ్యూస్ లను మిడతలు, తేనెలకు పోల్చి వారికి అందించవచ్చు. వారు తినుచుండగా, వారికి ఇష్టము లేని ఆహారమేమిటో, అది వారికి ఎందుకు ఇష్టము లేదో చెప్పమనండి.

**ముగింపు కార్యక్రమముః**

ఒక పిల్లవానిని బాప్తీస్మమిచ్చు యోహాను వలె నటించమని చెప్పండి. మిగతా పిల్లలు ఆ పిల్లవాని దగ్గరకు వచ్చినపుడు, బాప్తీస్మమిచ్చు యోహాను వారికీవిధంగా చెప్పాలి: 'యేసు నీ ప్రభువు, ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు!' ఈ విధంగా అందరికీ చెప్పిన తరువాత కొద్దిసేపు ఇంకొకరు బాప్తీస్మమిచ్చు యోహానువలె నటించి ఈ సువార్తను పంచుకోవచ్చు.




మనము ప్రార్థించినప్పుడు దేవుడు మన ప్రార్థనలు వింటాడు. ఆయన ఎల్లప్పుడు మనకు కావలసినది ఇవ్వడానికి ఇష్టపడతాడు .

కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడును గాక. 2 కొరింథి. 1 ః 3

---

### నా స్వస్థతకు సహాయపడేవి (ఆక్టివిటి షీటు)








# 12. బాప్తీస్మమిచ్చు యోహాను

**పాఠ్య ఉద్దేశ్యము:**

బాప్తీస్మమిచ్చు యోహాను దేవునికి చాలా ప్రత్యేకమైన వాడని పిల్లలు తెలుసుకుంటారు. ఎందుకంటే ఆయన, ప్రజలను యేసుప్రభువు కొరకు సిద్ధపరిచేవాడు.

**పిల్లలు వచ్చునప్పుడు: (10 నిమి)**

పిల్లలు వచ్చునప్పుడు, బాప్తీస్మమిచ్చు యోహాను కలరింగ్ పేజీలు రంగులు వేయడానికి ఇవ్వండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠతవాక్యం (5 నిమి):**

నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును; అతడు పుట్టినందున అనేకులు సంతోషింతురు. లూకా 1 :17

**బైబిలు కథ: ( 15 నిమి)**

<u>పరిచయము:</u>

ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేకమైన తలాంతు ఉంటుంది. దేనిలోనైనా మీరు నైపుణ్యం కలిగి ఉండవచ్చు. దేవుని కొరకు ఏదైనా చేయడానికి మనందరికి ప్రత్యేక తలాంతులుంటాయి. ఆయన చిత్తాన్ని నెరవేర్చడానికి దేవుడు మనందరికి ప్రత్యేక బహుమానాలిచ్చాడు. ఈ రోజు మనము బాప్తీస్మమిచ్చు యోహాను గురించి తెలుసుకోబోతున్నాము. ఈయనకున్న ప్రత్యేక బహుమానమేమిటంటే యేసు వచ్చుచున్నాడన్న సంగతి ప్రజలందరికి తెలియజేయుటం. అతడు యేసు ప్రభువు గురించి తెలియజేయడానికి ఎంతగా ప్రయాసపడేవాడంటే, తన ఆహారం గురించి కూడా పట్టించుకునేవాడు కాడు. అందుకని అతనికి ఏది దొరికితే అది తినేవాడు అతను మిడతలు, తేనే తినేవాడు .

బాప్తీస్మమిచ్చు యోహాను (కలరింగ్ పేజీ)





**వచ్చే వారం:**

బైబిలులోని మరి కొంత మంది ప్రత్యేకమైన వారి గురించి తెలుసుకోడానికి తిరిగి వచ్చేవారం రండి.

---

## యోర్ధాను నదికి వెళ్దాం

*బాప్తీస్మమిచ్చు యోహానును కనుగొనుటకు యోర్దాను నదికి ఆడుతూ పాడుతూ వెళ్ళే ప్రయాణము.*



**కావలసిన వస్తువులుః**

నీలం రంగు క్రేప్ పేపర్

కొన్ని తువాలులు (ఆప్షనల్)

**తరగతిలో మీరు చేయవలసినదిః**

క్రేప్ పేపర్ తీసుకొని, రెండు అడుగుల దూరంలో 12 అడుగుల పొడవు గల రెండు నిలువు గీతలు చేయండి. రెండు గీతల మధ్య ఉన్న స్థలం యోర్ధాను నదికి సాదృశ్యంగా ఉంటుంది. పిల్లలందరు నదికి ఒక వైపున నిలబడేటట్లు చేయండి. వారందరు కలిసి "యోర్ధాను నదికి వెళ్దాం" అనే పాటను పాడుతూ నదికి అవతలి వైపుకు గెంతాలి (పరుగెత్తకుండా). ఎవరైనా నదిని దాటలేకపోతే, నీవు నదిలో పడిపోయావు, బయటికి వచ్చి తడిని తువాలుతో తుడుచుకొ అని చెప్పండి. తరువాత వారి స్థలానికి వెళ్లి కూర్చునేటట్లు చేయండి. తరువాత గీతల మధ్య దూరాన్ని కొంచెం కొంచెం పెంచుతూ ఆటను కొనసాగించండి. ఈ విధంగా వారు దూకడానికి కష్టమయ్యేంతవరకు చేయండి.

యోర్ధాను నదికి వెళ్ళెదం
యోర్ధాను నదికి వెళ్ళెదం
యోర్ధాను నదికి వెళ్ళెదం
యోహానును చూచుటకు
**Jump!** *(ఈ మాట పలికి దూకాలి)* (రాగం : పేతురు ఒక్క సుత్తెతో)

మీరు చేయవలసినదిః

బాప్తిస్మమిచ్చు యోహానును చూడటానికి యోర్దాను నది దగ్గరికి చాలా మంది ప్రజలు

వచ్చారు. కాని వారు ఆయన మాటలు విన్నప్పుడు దూకి వెళ్లిపోలేదు. దానికి బదులు, వారి పాపాలను ఒప్పుకొని, యోర్దాను నదిలో బాప్తిస్మము పొందారు. ఈ విధంగా బాప్తిస్మమిచ్చు యోహాను యేసుకొరకు మార్గము సిద్ధపరిచాడు.
ఒక రోజు చాలా ప్రత్యేకమైన వ్యక్తి యోర్దాను నది దగ్గరకు బాప్తీస్మమిచ్చు యోహానును చూడడానికి వచ్చారు. అది ఎవరో మీరు చెప్పగలరా? అవును, అది యేసు. యేసును చూచినప్పుడు యోహాను ఇలా అన్నాడు, 'ఇదిగో, దేవుని గొర్రెపిల్ల!' తరువాత ఆయన యేసుకు యోర్దాను నదిలో బాప్తీస్మమిచ్చాడు. యేసు నీళ్లలో మునిగి లేచినవెంటనే ఆకాశము నుండి ఒక పావురము వచ్చి ఆయన మీద నిలిచింది. అప్పుడు దేవుడు ఈ విధంగా అన్నాడు, ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందిచుచున్నాను. మత్తయి 3 :17


---

## మిడతలు తిందాం!

*బాప్తస్మమిచ్చు యోహానును జ్ఞాపకము చేసుకోడానికి ఇది వికారమైనదే కాని రుచిగల అల్పాహార ఆక్టివిటి.*

**కావలసిన వస్తువులుః**

గుండ్రంగా లేక వెడల్పుగా ఉండే బిస్కెట్లు
మురుకులు లేక జంతుకలు
చోకో చిప్స్ లేక జమ్స్
పీనట్ బటర్
ప్లాస్టిక్ చాకులు (నైఫ్) లేక స్పూన్స్



**మీరు చెప్పవలసినదిఃక్**

బాప్తీస్మమిచ్చు యోహాను నిజంగా కష్టపడి పనిచేసే వ్యక్తి. ఆయన పని ఎంటంటే యేసు త్వరగా వచ్చుచున్నాడని, అందరు పాపం చేయడం మానివేయమని చెప్పడం. అతడు ఎంతగా ప్రయాసపడ్డాడంటే, అడవిలో అతనికి ఏది దొరికితే అది తినేవాడు . అతనికి కొట్టుకు వెళ్లి ఆహారం తెచ్చుకోడానికి గాని చేపలు పట్టుకోడానికి గాని వీలు లేకపోయింది. అందుకు అతడు మిడతలు, అడవి తేనె తినేవాడు. తేనె అయితే పరవాలేదు? కాని పురుగులు? మిడతలాగా కనిపించే రుచిగల అల్పాహారాన్ని మనము చేయడానికి ప్రయత్నం చేద్దాం.



**తరగతిలో మీరు చేయవలసినది:**

మొదటిగా పిల్లలకు ఒక బిస్కెట్టు మీద పీనట్ బటర్ పూయడానికి సహాయంచేయండి. తరువాత మురుకులు లేక జంతుకలను కాళ్లలాగా ఇరువైపులా అతికించమనండి. ఇప్పుడు దీనిపై మరొక బిస్కెట్ పెట్టమనండి. దీని మీద పీనట్ బటర్ సహాయంతో చాకో చిప్స్ లేక జమ్స్ ను కన్నులు లాగ అతికించమనండి. ఆ తరువాత ఆరగించండి.

'యేసు, ఆయన శిష్యులు మనలను దర్శించుటకు వచ్చారు!' అని మరియ జవాబిచ్చింది.

'అయ్యో!' అంటూ నిట్టూర్చింది మార్త. 'ఎవరూ వస్తారని నేను ఊహించలేదే? ఇప్పుడు చేయాల్సిన పని చాలా ఉంది.'

వంటగదిలో గిన్నెల శబ్దాలు వినిపిస్తున్నాయి. మార్త అందరికి నీళ్లు అందించింది. వచ్చిన అతిథులు భోజనం చేయడానికి అన్ని విధాల ఏర్పాట్లు చేస్తుంది. మార్త విస్తారమైన పనులతో నిమగ్నమై ఉంది.

అదే సమయంలో, మార్త సహోదరియైన మరియ యేసు పాదముల యొద్ద కూర్చొని ఆయన మాటలు వింటూ ఉంది. యేసు మాటలు వినాలని మరియ ఎంతో ఆశపడేది. ఈ రోజు ఈ మంచి అవకాశాన్ని ఆమె చేజార్చుకోదలచలేదు. యేసు చెప్పే ప్రతీ మాటను ఆమె శ్రద్ధగా ఆలకిస్తుంది. యేసు పరలోకము గూర్చి చెప్పబోతుండగా, హఠాత్తుగా మార్త ఆటంకపరచింది.

'యేసు! చేయాల్సిన పని చాలా ఉంది. నేను ఒంటరిగానే చేయాలా? మరియను నాకు సహాయము చేయమని చెప్పండి.'

అందుకు, మార్త, ఇటు వచ్చి నా దగ్గర కూర్చో, అన్నాడు యేసు.

కాని ప్రభువా, పనంతా ... ...

మార్తా, మార్తా, నీవు విస్తారమైన పనులలో నిమగ్నమయ్యావు. ఇల్లును శుభ్రపరచుట, భోజనము సిద్ధపరచుట అవసరమేగాని ఈ సమయంలో కాదు, అన్నాడు యేసు. నీ సహోదరి ఉత్తమమైనదానిని ఎంచుకుంది.

కాని అతిధులకు ఆతిధ్యము ఇవ్వడం ముఖ్యము కాదా? అడిగింది మార్త.

అవును ముఖ్యమే, కాని ఇప్పుడు కాదు. మరియ తన ప్రయోజనము నిమిత్తము నా మాటలు వింటుంది. నేను మీతో కొద్ది సమయమే గడపనున్నాను. నేను వెళ్ళిన తరువాత మీ పనులు చేసుకొనుటకు చాలా సమయముంటుంది'.





# 13. మరియ, మార్త

**పాఠ్య ఉద్దేశ్యము:**

దేవుని వెంబడించుట, వినుట, శ్రద్ధ చూపుట, ఆత్మీయ ఎదుగుదల అను అంశాలు నేర్చుకుంటారు. యేసును గురించి తెలుసుకొని, ఆయనకు ఏయే సమయాల్లో ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలో పిల్లలు నేర్చుకుంటారు.

**పిల్లలు వచ్చునప్పుడు:(10 నిమి)**

తరగతికి ముందు, రెండు బల్లలపై మొదలగు ఏర్పాట్లు చేయండి:

ఒక బల్లపై, కలరింగ్ పేజీలు లేక పేపర్లు, క్రేయాన్స్, చిత్రాలు గీయడానికి పెట్టండి. పజిల్స్ లేక బొమ్మల పుస్తకాలు కూడ పెట్టవచ్చు. ఇంకొక బల్లపై అల్లరికి సంబంధించిన వస్తువులు అనగా ట్రక్కులు, సంగీత వాయిద్యాలు, ఆట వస్తువులు మొదలగునవి పెట్టండి. పిల్లలకు ఏదైనా ఒక బల్లపై కూర్చొని ఆడడానికి అవకాశం ఇవ్వండి, లేక మీరే నిర్ణయించండి. కొన్ని నిమిషాల తరువాత, బల్లలపై ఉన్న వస్తువులు తీసేసి, మొదలగునవి చర్చించండి.

1. ఏ బల్ల నిశబ్దంగా ఉంది?
2. ఏ బల్ల దగ్గర ఎక్కువ అల్లరి ఉంది?
3. మనము మౌనంగా ఉంటూ అదే సమయంలో వినోదాన్ని పొందవచ్చా?
4. మౌనంగా ఉండే ఒక సమయాన్ని పేర్కొనండి?
5. అల్లరిగా ఎప్పుడు ఉండవచ్చు?

సలహా: ఒక్కొక్కరు జవాబులు చెప్పడానికి పిల్లలకు సులభంగా ఉండే విధంగా 'తరువాత వంతు ఎవరిది?' – టీచింగ్ ఎయిడ్ లో ఉండే సలహాలను పాటించండి.

**ప్రారంభ ప్రార్థన మరియు స్తుతి ఆరాధన: (5 నిమి)**

**కంఠత వాక్యం : (5 నిమి)**

యేసు వైపు చూడుము. హెబ్రీ 12 :2

యేసు వైపు చూడడమంటే ఆయనకు పట్ల ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉండడం. తద్వారా మనమాయనకు మరింత దగ్గరగా చేరగలము. మన కన్నులతో చూడడమే కాకుండ

మన హృదయంతో, మన మనస్సుతో ఆయనను సమీపించాలి.

**బైబిలు కథ: (15 నిమి)**

<u>పరిచయం:</u>

ఈ రోజు మన బైబిలు కథలో యేసుని ప్రేమించిన ఇద్దరు స్త్రీల గురించి తెలుసుకోబొతున్నాం. కాని యేసు దర్శించుటకు వచ్చినపుడు ఒక స్త్రీ విస్తారమైన పని పెట్టుకొని యేసుతో సమయాన్ని గడపలేకపోయింది. అయితే తను ఏం పని చేస్తుందో చూద్దాం .

**వాక్య భాగం:** లూకా 10 : 38 - 41

**చర్చించవలసిన ప్రశ్నలు:**

1. యేసు దిర్శించిన ఇద్దరు స్త్రీల పేర్లు ఏమి? (మరియ, మార్త)
2. యేసు దర్శించుటకు వచ్చినప్పుడు మరియ ఏమి చేసింది? (యేసు పాదముల యొద్ద కూర్చొని ఆయన మాటలు విన్నది.)
3. మరియ యేసు మాటలు వింటున్నప్పుడు, మార్త ఏం చేస్తుంది? (ఆహారం సిద్ధపరిచే పనిలో ఉంది.)
4. మార్త, మరియ సహాయం కోరిందా? (అవును.)
5. ఆ సమయంలో మరియ మార్తలలో ఎవరు సరియైన పని చేసారు? (మరియ)
6. ఒక వేళ ఈ రోజు యేసు మీ యింటికి వచ్చినట్లయితే, మీరు ఆయనతో ఉండడానికి ఇష్టపడతారా? లేక బయట ఆడుకోడానికి ఇష్టపడతారా?

**వినోద సమయం: (10 నిమి)**

మరియా లేక మార్తా? (ఆట)

**ప్రత్యామ్నాయ వినోద సమయం: (10 నిమి)**

బిజీగా ఉన్నావా? లేక దేవునికి సమీపంగాఉన్నావా?

**ముగింపు ప్రార్థన/అల్పాహారము: (10 నిమి)**

పిల్లల కోసం రెండు రకాల క్రీమ్ బిస్కెట్లు తీసుకురండి. రెండింటిని అందరికి చెరొకటి పంచి పెట్టండి. ఈ రోజు నేర్చుకున్న పాఠం కోసం, అల్పాహారం కోసం ప్రార్థన



చేసిన తరువాత వారు తినే తినుబండారం కూడా మరియ, మార్త వలె ఉన్నాయని వివరించండి. మరియ, మార్తల వంటి మంచి వ్యక్తుల వలె ఈ రెండు రకాల తినుబండారాలు కూడా తినడానికి చాలా బాగున్నాయి. మరియ, మార్త, యేసుకు మంచి స్నేహితులు. మరియు ఆయన కూడా వారిద్దరిని ప్రేమించాడు. అయితే కొన్ని సార్లు మనం మరియ వలె ఉంటాము, మరి కొన్ని సార్లు మార్త వలె ఉంటాము. మనము ఒకసారి ఒకరకమైన తినుబండారాన్ని, ఇంకోసారి ఇంకోరకమైన తినుబండారాన్ని ఇష్టపడవచ్చు. కాని ఇప్పుడు ఈ రెండింటినీ ఆస్వాదిద్దాం!

**ముగింపు కార్యక్రమము:**

మళ్లీ అల్లరి ఆట వస్తువులను, మౌనంగా చేసే వాటిని ప్రారంభంలో చేసిన విధంగా రెండు బల్లలపై ఉంచండి. వారు వెళ్లేంతవరకు వాటితో ఆడుకొనే అవకాశం ఇవ్వండి.

**వచ్చేవారం:**

ప్రత్యేకమైన వ్యక్తుల గురించి ఇంకా తెలుసుకొనుటకు తిరిగి రండి.

---

## యేసు మరియ మార్తలను దర్శించుట (కథ)

ఇది బైబిలు లోని ఒక చిన్న కథ. దీని ద్వారా, మనము ఎప్పుడు కష్టపడి పనిచేయాలో, ఎప్పుడు మౌనంగా ఉండి దేవుని మాటలు వినాలో నేర్చుకుంటాం .

లూకా 10 : 38 - 42

మరియ, ఎవరో తలుపు కొడ్తున్న శబ్దం విని, త్వరపడి వెళ్లి తలుపు తెరిచింది.

'యేసు! లోపలికి రండి', అని ఉత్సాహంగా అంది మరియ.

'ధన్యవాదాలు మరియ! నా శిష్యులు కూడ లోపలికి రావచ్చా, బయట ఎండగా ఉంది.' అడిగారు యేసు.

'రండి, అందరు లోపలికి రండి! ఇక్కడ మంచిగా చల్లగా ఉంటుంది.'

ఇంటి లోపలి నుండి మార్త ఈ విధంగా అంది, 'ఎవరు వచ్చారు మరియ?'